జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 25 జూలై 2026
పేజీలు : 8



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 25లోగా రెండు జతల యూనిఫాంలు



## ప్రజలతో మర్యాదపూర్వకంగా
# వ్యవహరించాలి



పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలి

రామగుండం పోలీస్ కమిషనర్



# జంతర్ మంతర్ యువత ఉద్యమానికి ప్రభుత్వ పెద్దలు స్పందించాలి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణం

### రాజీనామా చేయాలని పౌర సంఘాల డిమాండ్

గత నెల రోజులుగా న్యూఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా ఉద్యమిస్తున్న దేశ యువత లేవనెత్తిన న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని వివిధ పౌర సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జంతర్ మంతర్ యువత ఉద్యమానికి మద్దతుగా సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 22 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పెండింగ్ పీఎంఎఫ్ఎంఈ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార తయారీ సంస్థల ఫార్మలైజేషన్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద పెండింగ్‌లో ఉన్న బ్యాంకు రుణ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సూక్ష్మ ఆహార తయారీ రంగంలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని అ న్నారు.

# సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఉద్యోగులకు కూడా రూ.1 కోటి ప్రమాద బీమా వర్తింపు ఏఐటీయూసీ అధ్యక్ష ,కార్యదర్శులు



వి. సీతారామయ్య కొరిమి రాజ్ కుమార్

**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ పరిధిలోని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా కార్పొరేట్ సాలరీ అకౌంట్ ద్వారా అందించే రూ.1 కోటి యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కవర్ వర్తించేలా సంబంధిత బ్యాంకులు అంగీకరించినట్లు ఏఐటీయూసీ సింగరేణి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ లు తెలిపారు. వారు మాట్లాడుతూ, కార్పొరేట్ సాలరీ అకౌంట్ కలిగిన ఉద్యోగి ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో సంబంధిత నిబంధనల ప్రకారం అతని కుటుంబానికి రూ.1 కోటి ప్రమాద బీమా ప్రయోజనం అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీలోని ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. అదేవిధంగా, సింగరేణి సూపర్ బజార్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఇదే తరహా రూ.1 కోటి ప్రమాద బీమా సౌకర్యం వర్తించేలా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యాజమాన్యం మరియు సంబంధిత బ్యాంకులతో చర్చలు జరుపుతూ నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు. సింగరేణి సంస్థ పరిధిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి సమాన సంక్షేమ సౌకర్యాలు, భద్రతా పరిరక్షణ, ఆర్థిక రక్షణ కల్పించడమే ఏఐటీయూసీ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

# జంతర్ మంతర్ యువత ఉద్యమానికి ప్రభుత్వ పెద్దలు స్పందించాలి

## కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణం రాజీనామా చేయాలని పౌర సంఘాల డిమాండ్





**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** గత నెల రోజులుగా న్యూఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా ఉద్యమిస్తున్న దేశ యువత లేవనెత్తిన న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని వివిధ పౌర సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జంతర్ మంతర్ యువత ఉద్యమానికి మద్దతుగా సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 22 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా దేశ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. నేడు ప్రజలు బాధ్యతతో కూడిన పాలనను కోరుకుంటున్నారని, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించలేని మంత్రులు పదవుల్లో కొనసాగడం సరికాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని, పార్లమెంట్‌కు నిరసన ప్రదర్శనగా వెళ్తున్న యువతపై అమానుషంగా దమనకాండ కొనసాగించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. యువతపై బలప్రయోగం చేయడం ద్వారా సమస్యలకు పరిష్కారం లభించదని, వారి ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం స్పందించాలని కోరారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ నిరసన తెలుపుతున్న వారిని దేశద్రోహులు, విదేశీ ఏజెంట్లు అంటూ ముద్ర వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలను గౌరవించడం ప్రజాస్వామ్య స్ఫూర్తి అని, విమర్శలను అణచివేయడం కంటే ప్రజల సమస్యలను పరిష్కరించడంపైనే ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఉపాధి అవకాశాల కల్పనకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక కన్వీనర్ క్యాతం రవికుమార్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు జైపాల్ సింగ్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, జైభారత్ రాష్ట్ర నాయకులు జీవన్ జోయల్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బింగి సుధాకర్, అరుణోదయ సమాఖ్య నాయకులు ఆడెపు సమ్మయ్య, బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యదర్శి దూర్కె మోహన్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు అందె మంగ, తెలంగాణ జన సమితి నాయకులు ప్రదీప్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గంజి రాజన్న, సామాజిక ఉద్యమకారులు శ్రీమన్నారాయణ, సంకె రవి, బ్రహ్మానందం, మేకల రామన్న, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు నీరటి రాజన్న, బుస్సా యాదగిరి, పోచమల్లు, సమ్ము రాజన్న, గజ్జెల్లి వెంకటయ్య, సూర్యనారాయణ గౌడ్, గంట సత్యం, మంతెన రాజమల్లు తదితరులు పాల్గొని జంతర్ మంతర్‌లో కొనసాగుతున్న యువత ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.



జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.మొక్కలు నాటి నీరు పోసి వాటిని సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ ను గ్లోబల్ ఐటి హబ్ గా మార్చడంలో కీలకపాత్ర పోషించారని అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ నాయకులు సాయిని ప్రసాద్ నేత,ఫజల్ ఖాన్, జాడి గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, ముస్వర్ అలీఖాన్, భరత్ కుమార్, జాజాల శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు

**మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు**





**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామా రావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఎల్ఐసీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన దూరదృష్టి, కార్యాచరణ ఎంతో దోహదపడిందని కొనియాడారు. యువత, ప్రజల సంక్షేమం కోసం కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కేటీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని కార్య కర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెంది న పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని కేటీఆర్ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## బీసీ ఐక్యతకు బాటలు వేసే మహాసభ



**మంచిర్యాలరూరల్ జులై24(ప్రజాజ్యోతి)**బీసీ మండల్ డే సందర్భంగా అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ ప్రచారానికి సంబంధించిన పోస్టర్లు,కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా. నీలకంఠేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.నీలకంఠేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు7న బెంగళూరులో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల హక్కుల పరిరక్షణ, సామాజి కన్యాయం,రాజకీయ సాధికారత కోసం ప్రతి బీసీ కుటుంబం ఈ మహాసభకు తరలి రావాలని కోరారు.అనంతరం బీసీ నాయకులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నేరెళ్ల వెంకటేష్, రాజేశం, కుండీల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్,కార్పొరేటర్ బిలాల్, కిరణ్,ఆనంద్,ఎండి సలాం, సుమన్‌తో పాటు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల వారసులు సిమ్స్ ప్రత్యేక కోటా

**ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**శ్రీరాంపూర్ ఏరియా జి .ఎం. మేనేజర్ మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్), రామగుండంలో 2026--27 విద్యా సంవత్సరానికి సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లల కోసం కేటాయించిన 7 ప్రత్యేక కోటా సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఇటీవల విడుదలైన నీట్--2026 ఫలితాల్లో అర్హత సాధించిన సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు ఈ ప్రత్యేక కోటా సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సీట్ల కేటాయింపు పూర్తిగా మెరిట్ ఆధారంగా జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన గని లేదా విభాగం హెచ్‌వోడి (శాఖాధిపతి) ద్వారా ఎస్‌ఏపీలో ప్రత్యేక కోడ్ ప్రకారం ఉద్యోగి వివరాలను ధృవీకరించుకుని, నీట్ ర్యాంకు కార్డు, ఇతర ధ్రువపత్రాలతో కలిసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. దరఖాస్తులను జీఎంబిహెచ్ ఆర్‌డీ ఏఎస్‌సీసీఎల్ మైన్స్.కామ్ లేదా హెచ్‌ఆర్‌డీబీసీ ఆర్ పీఏఎస్‌సీసీఎల్‌మైన్స్.కామ్ ఈ-మెయిల్ చిరునామాలకు ఆగస్టు 5, 2026లోపు పంపాలని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగులు, అధికారుల వారసులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య విద్యలో తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## ఇంధన్ పెళ్లి రేంజ్ లో టేకు చెట్ల నరికివేత



**జన్నారం,జులై24 (ప్రజాజ్యోతి)** జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ లోని ఇంధనపెల్లి సౌత్ బీట్ లో 4 టేకు చెట్లు నరికివేతకు గురయ్యాయని రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. నరికివేతకు గురైన నాలుగు టేకు చెట్లల్లో రెండు గాలికి పడిపోగా, ఒకటి కాలిపోయిందని వీటి విలువ సుమారు రూపాయలు 60 వేల వరకు ఉంటుందని తెలిపారు. టేకు చెట్టులను నరికిన వారి గురించి విచారణ చేస్తున్నామని,వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇందులో ఒకవేళ అటవీశాఖ సిబ్బందికి సంబంధం ఉంటే వారి పైన కూడా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుకను, అక్రమ కలప రవాణాను నివారిస్తున్న సందర్భంలో కొందరు కావాలని చిన్న చిన్న వాటిని పెద్దగా చూపుతున్నారని కావున అటవీ శాఖకు ప్రజలు సహకరించాలని రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ కోరారు.

## విచ్చలవిడిగా పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు

**7 రోజుల్లోగా యజమానులు స్పందించాలి.. లేదంటే గోశాలలకు తరలింపు**

**మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్చరిక**




**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** పట్టణంలో ఆవులు, గేదెలను విచ్చలవిడిగా రహదారులపై వదిలివేయడం వల్ల ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పశువుల యజమానులు తమ బాధ్యతను గుర్తించి, పశువులను తప్పనిసరిగా ఇంటి ఆవరణలో లేదా తగిన సురక్షిత ప్రదేశంలో ఉంచాలని సూచించారు. ప్రధాన రహదారులు, పురవీధుల్లో సంచరిస్తున్న పశువుల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలు సంభవించి పాదచారులు, వాహనదారులు గాయపడే పరిస్థితులు నెలకొంటున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు .ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేదీ నుంచి ఏడు రోజులలోపు పశువుల యజమానులు తమ ఆవులు, గేదెలను రోడ్లపై వదిలివేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత కూడా రహదారులపై సంచరించే పశువులను నగరపాలక సంస్థ సిబ్బంది పట్టుకొని గోశాలలకు తరలిస్తారని, ఇందుకు సంబంధించిన పూర్తి బాధ్యత పశువుల యజమానులదేనని హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రమైన పట్టణ వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ ప్రజా ప్రయోజనకర సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని మీడియా ప్రతినిధులను కోరారు.

## బీజేపీ సీనియర్ నేత ముల్కల్ల మల్లారెడ్డికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి,నాయకుల నివాళి



**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి మృతికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ముల్కల్ల మల్లారెడ్డి నివాసానికి వెళ్లిన ఆయన, మల్లారెడ్డి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ముల్కల్ల మల్లారెడ్డి 2013లో భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని అన్నారు. 2014లో బీజేపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన మరణంతో బీజేపీ ఒక సమర్థుడైన, నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముల్కల్ల మల్లారెడ్డి మృతిపట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, బీజేపీ జాతీయ బీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ కూడా సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించినట్లు తెలిపారు. మల్లారెడ్డి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరం గా కవ్వాల్ గ్రామ దళిత కాలనీలు



**జన్నారం,జూలై24 (ప్రజాజ్యోతి)** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య శుక్రవారం మండలంలోని కవ్వాల్ దళిత వాడను సందర్శించి దళితవాడ సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హత కలిగిన అనేకమంది దరఖాస్తు చేసిన కూడా మొదటి విడతలో ఇల్లు మంజూరు కాలేదని అన్నారు. ఉన్న ఇండ్లను కూలగొట్టుకొని ఇందిరమ్మ ఇల్లు కోసం కవర్లు కప్పుకొని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో దళితులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం తో అనేకమంది నిరుపేద దళితులు పెంకుటిల్లలో, రేకుల షెడ్ల లో కవర్లు కప్పుకొని జీవిస్తున్నారని ప్రత్యక్షంగా సర్వేలో చూసామని ఆయన తెలిపారు. నిరుపేదలైన దళితులకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. దళిత వాడ సిసి రోడ్డు లేక మురికిగుంటలుగా ఉన్నాయని, నాలీలు ఉన్నా కూడా తీయడం లేదని, విద్యుత్ స్తంభాలు సరిపోను లేవని వీటిని వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కరికారపు అశోక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండగొర్ల లింగన్న, సిఐటియు నాయకులు లక్ష్మణ్, దాసన్న రాజన్న, అంబటి కాంతయ్య, కురుమ శంకరయ్య, గోపాల ఆశయ, గోపాల రమేష్, మామిడి వెంకటరాజ్యం, అల్లాటి రాజన్న, కాలువ చంద్రయ్య సత్తవ్వ, భూమవ్వ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై రాహుల్ గాంధీకి గౌరవం లేదు

## - బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్



**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్య వ్యవస్థపై కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి గౌరవం లేదని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ విమర్శించారు. పార్లమెంట్‌లో నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, సభలో చర్చకు సహకరించకుండా దేశంలో అత్యంత భద్రత కలిగిన ప్రధానమంత్రి నివాసం ముందు ధర్నా నిర్వహించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నివాసం ముందు చేపట్టిన నిరసనకు వ్యతిరేకంగా శుక్రవారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు, ఇతర రాష్ట్ర నాయకులను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణికి నిదర్శనమని విమర్శించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రిని విధ్వంసకర వ్యక్తిగా చిత్రీకరించడం, పిరికివాడిగా సంబోధించడం, నీట్ ప్రశ్నపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ఎంపీ రాజకీయ పరిణతి లోపాన్ని వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో ఆయన తండ్రి ఐదేళ్లపాటు భారతీయ జనతా పార్టీలో ఉన్నప్పుడు మోదీ పాలనలో ఈ ఆరోపణలు ఎందుకు కనిపించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అమ్మిరిశెట్టి రాజ్ కుమార్, పెద్దపల్లి పురుషోత్తం, ఆంజనేయులు, పట్టి వెంకటకృష్ణ, పచ్చ స్వప్నరాణి, మోతే సుజాత, ప్రేమ్‌సింగ్, పానుగంటి మధు, వైద్య శ్రీధర్, మేరడగొండ శ్రీనివాస్, బొట్ల సత్యం, శతరుణ్ సింగ్, బుద్ధారపు రాజమౌళి, గుండా రాజబాబు, రాకేష్, రేణు, గందె శ్రీనివాస్, ముల్కల్ల కుమార్, ఇప్ప సురేష్, ఆడపు కుమారస్వామితో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ పీఎంఎఫ్ఎంఈ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి





**బ్యాంకులు, శాఖల సమన్వయంతో**
**లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి**
**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార తయారీ సంస్థల ఫార్మలైజేషన్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద పెండింగ్‌లో ఉన్న బ్యాంకు రుణ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సూక్ష్మ ఆహార తయారీ రంగంలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని అ న్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన పీఎంఎఫ్ఎంఈ సింగిల్ విండో డ్రైవ్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతంగా పెంపొందించడంలో పీఎంఎఫ్ఎంఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులకు విలువ జోడించి నాణ్యమైన ఆహార ఉత్పత్తులుగా మార్కెట్లోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం సిద్ధం చేసిన ప్రతి పీఎంఎఫ్ఎంఈ దరఖాస్తుకు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను సంబంధిత బ్యాంకులకు పూర్తి స్థాయిలో సమర్పించి, సాంకేతిక లోపాలు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లు ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించి, రుణాలు సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణాలు అందించి యూనిట్ల స్థాపన ప్రక్రియను వేగవంతం చేయాలని, బ్యాంకులు, సెర్ప్, పరిశ్రమల శాఖ, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీతో పాటు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను సింగిల్ విండో విధానంలో పరిష్కరించి, పథకం అమలులో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ఆహార ప్రాసెసింగ్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్థానిక వ్యవసాయ ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, గ్రామీణ యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రతి అర్హుడైన లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బ్యాంకుల వారీగా జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను సమీక్షించి, త్వరితగతిన పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి డి. అంజయ్య, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయ అధికారులు, శాఖల మేనేజర్లు, సెర్ప్ ఏపీఎంలు, సీసీలు, మెప్మా సిబ్బంది, పీఎంఎఫ్ఎంఈ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ



**తాండూరు. జూలై 24 ప్రజాజ్యోతి**తాండూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఐబి వద్ద కేక్ కట్ చేసి తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగపతి సురేష్ బాబు, పూసాల ప్రణయ్ కుమార్, ఎల్క రామచందర్, మాసాడి శ్రీరాములు, గట్టు సంతోష్ కుమార్, అబుసాదు, జాడి పోషం, దుర్గం శ్రీనివాస్, గడ్డం మణికుమార్, బాబుఖాన్, రావుల స్వామి, చింటూ, ఇగ్బాల్ హబీబ్, ఖలీల్, సుమన్, తిరుపతి, సంతోష్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వాస్తాపూర్‌లో నూతన అంగన్వాడీఆ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్


**వట్టోలిలో రూ.37 లక్షలతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ**



**బాసర జూలై 24 (ప్రజా జ్యోతి)** లోకేశ్వరం మండలంలోని వాస్తాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మండలంలోని అన్ని గ్రామాలకు నూతన ఈజీఎస్ పథకం కింద కమ్యూనిటీ హాళ్లు, కళ్యాణ మండపాలను మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.అదేవిధంగా చెరువుల మరమ్మతులు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చేపట్టి సాగునీటి సౌకర్యాలను మెరుగుపరుస్తామని, మండలంలోని అన్ని ప్రధాన రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం వట్టోలి గ్రామంలో రూ.37 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమిపూజ నిర్వహించారు. విద్యాభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సీనియర్ నాయకులు, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు, పాల్గొన్నారు.

# పండరీపూర్ ఆషాఢీ ఏకాదశి యాత్ర భక్తి, సమానత్వానికి ప్రతీక

## విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్




**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** మహారాష్ట్రలోని పండరీపూర్ క్షేత్రంలో నిర్వహించే ఆషాఢీ ఏకాదశి వారీ ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక యాత్రగా నిలిచిందని విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. సుమారు ఎనిమిది శతాబ్దాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ మహాయాత్రలో లక్షలాది మంది వార్కరీ భక్తులు వందల కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి శ్రీ విఠోబా (పాండురంగ విఠల్) స్వామిని దర్శించుకోవడం విశేషమన్నారు. ఈ యాత్రలో సంత్ జ్ఞానేశ్వర్ మహారాజ్, సంత్ తుకారాం మహారాజ్ పాల్కీ ఉత్సవాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. "విఠల్... విఠల్...", "జై జై రామ్ కృష్ణ హరి" నామస్మరణలతో పాటు అభంగ గానాల మధ్య భక్తులు ఆషాఢ శుద్ధ ఏకాదశి నాటికి పండరీపూర్ చేరుకుని స్వామివారిని దర్శించుకోవడం వార్కరీ సంప్రదాయానికి విశిష్ట గుర్తింపని వివరించారు. పండరీపూర్ వారీ కేవలం ఒక తీర్థయాత్ర మాత్రమే కాదని, భక్తి, సమానత్వం, సేవాభావం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని వేణు మాధవ్ అన్నారు. కుల, మత, వర్గ, ఆర్థిక భేదాలకు అతీతంగా లక్షలాది మంది ఒకే మార్గంలో నడుస్తూ భగవంతుని సన్నిధిలో అందరూ సమానమే అనే సందేశాన్ని ప్రపంచానికి చాటుతున్నారని పేర్కొన్నారు. యాత్ర మార్గమంతా భజనలు, అన్నదానాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పరస్పర సహకారంతో ప్రయాణించడం ఈ వారీ ప్రత్యేకత అని తెలిపారు. నడకనే తపస్సుగా, నామస్మరణనే జీవిత మార్గంగా భావించే వార్కరీ సంప్రదాయం భారతీయ భక్తి ఉద్యమానికి సజీవ చిహ్నంగా నిలిచిందన్నారు. ఆషాఢీ ఏకాదశి సందర్భంగా జరిగే ఈ మహాయాత్ర భగవంతుడిని చేరుకోవడానికి సంపద, అధికారం అవసరం లేదని, నిజమైన భక్తి, వినయం, సేవాభావం ఉంటే చాలని చాటి చెబుతోందన్నారు. ప్రతి ఏడాది ఆషాఢీ ఏకాదశి సందర్భంగా పండరీపూర్‌లో జరిగే ఈ మహాయాత్ర భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక సమరసతకు ప్రతీకగా నిలుస్తూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తోందని ఆళవందార్ వేణు మాధవ్ వివరించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 25లోగా రెండు జతల యూనిఫాంలు

## సీఎస్ సంజయ్ జాజు ఆదేశం

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులను ఆగస్టు 25లోగా అందించేలా అన్ని జిల్లాల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులు తదితరులతో ఆయన సమీక్ష సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యాజమాన్యంలోని పాఠశాలలు, గురుకులాల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల కొలతలు సకాలంలో తీసుకోవడంతో పాటు మాస్టర్ ట్రైలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా యూనిఫాంల కుట్టు పనులు వేగంగా పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా కందులు, పెసర్లు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల నియంత్రణపై అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యార్థులకు నిర్ణీత గడువులోగా యూనిఫాంలు అందించేందుకు సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం, లోటు వర్షపాత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుకు ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు . ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సందడి సందడిగా మహిళల వనభోజనాలు...

వర్షాలు బాగా కురవాలని అమ్మవారికి మొక్కులు చెల్లించిన మహిళలు.



**తాండూర్ జిల్లా 24 ప్రజాజ్యోతి** తాండూరు మండల కేంద్రంలోని మాదారంలో మహిళల వన భోజనాల సందడి. మండలం సింగరేణి ప్రాంతమైన మాదారం ఫ్రెండ్షిప్ లో మహిళలందరూ కలిసి శుక్రవారం రోజున వనభోజనాల సందడిలో ఎంతో ఆనందంగా గడిపారు అటవీ ప్రాంతంలోని జలపాతంలో అందరూ మహిళలు కలిసి అక్కడే వంట చేసుకొని సహపంక్తి భోజనాలు చేసి జలపాతం వద్ద ఎంజాయ్ చేశారు.ఆశాడం నేపథ్యంలో అక్కడే గోరింటాకు పెట్టుకొని సంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు అక్కడే బస చేసి సందడి చేశారు. వర్షాలు కురావలని పాడి పంటలు పుష్కలంగా పండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

## కేటీఆర్‌కు 50వ జన్మదిన శుభాకాంక్షలు..

50 మందికి ఉద్యోగాలు కల్పించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ బర్త్‌డే ఛాలెంజ్



**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే. తారక రామారావు (కేటీఆర్)కు 50వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూనే పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ వినూత్న బర్త్‌డే ఛాలెంజ్ ను విసిరారు. 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని కనీసం 50 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కేటీఆర్ ను శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, కేటీఆర్ పదేళ్లపాటు రాష్ట్ర మంత్రిగా వివిధ శాఖల్లో బాధ్యతలు నిర్వహించిన నేపథ్యంలో సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ జన్మదినాన్ని గుర్తుండిపోయేలా జరుపుకోవాలని సూచించారు. 50వ పుట్టినరోజు సందర్భంగా 50 మంది యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా యువతకు భరోసా కల్పించవచ్చని అన్నారు. అలాగే గతంలో గ్లోబరీనా సంస్థ వ్యవహారం, ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా అనేక మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడిన విషాద ఘటనలను గుర్తు చేశారు. ఆ బాధిత విద్యార్థులు, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, వారికి అండగా నిలవాలని కేటీఆర్‌ను కోరారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకు పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం, బాధిత విద్యార్థులకు చేయూతనివ్వడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని ఎంపీ వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. చివరగా కేటీఆర్‌కు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, "జై హింద్..జై తెలంగాణ" అన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ నిరసన:

కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి



**బాసర జులై 24 (ప్రజా జ్యోతి)** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీ చార్జి చేయడాన్ని ఖండిస్తూ బాసర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మమ్మాయి రమేష్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాటి చార్జ్ చెయ్యడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పక్కద్బందీ చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో నిర్మల్ జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మమ్మాయి రమేష్,బాసర టౌన్ అధ్యక్షులు రాజేశ్వర్ దేశాయి,వఇ జనరల్ సెక్రెటరీ సంజీవ్ రావ్ దేష్ముఖ్,ఆత్మ డైరెక్టర్ జలీల్, 10వ వార్డు మెంబర్ నానం సాయిలు,సీనియర్ నాయకులు ఖలీల్, జంగం రాజేందర్,జఙ నాగరాజు, నానం నర్సయ్య, రామదాస్, భుమన్నోల్ల అశోక్,గురప్ప శంకర్,ఎఎ విక్రమ్, విశ్వనాథ్ దేష్ముఖ్,తదితరులు పాల్గొన్నారు....

## మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**నిర్మల్, జూలై 24:ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, నిర్మల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతంగా పాటించాయి.నీట్ పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనలో భాగంగా ఈ బంద్ నిర్వహించరు.అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై పోలీసులు వ్యవహరించిన తీరును కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. దీనికి నిరసనగా విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా బంద్‌కు సహకరించిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులకు కూచాడి శ్రీహరి రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూనేరు భూమన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, మాజీ డీసీఎంహెచ్ చైర్మన్ నారాయణరెడ్డి,మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దశరథ్ రాజేశ్వర్, మాజీ అడెల్లి పోచమ్మ దేవస్థాన చైర్మన్ వంజర్ శ్రీనివాస్ రెడ్డి, భోల్లోజి నర్సయ్య, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు నారాయణరెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ వివిధ గ్రామాల సర్పంచ్,ఎంపీటీసీలు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో తొలిసారిగా వైభవంగా శ్రీ వారాహి దేవి నవరాత్రి మహోత్సవాలు

### భక్తులతో కిటకిటలాడిన టీటీడీ కల్యాణ మండపం

### వాసుకి పరమేశ్వరి సేవా సంస్థ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు..



**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో వాసుకి పరమేశ్వరి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ రాఘవ నామ సంవత్సరం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన శ్రీ వారాహి దేవి నవరాత్రి మహోత్సవాలు భక్తిపూర్వకంగా, అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు, ఆషాఢ శుక్ల పాడ్యమి నుంచి నవమి వరకు నిర్వహించిన ఈ మహోత్సవాల్లో మంచిర్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి సందర్భంగా ప్రతిరోజూ సుప్రభాత సేవ, అభిషేకం, కుంకుమార్చన, శ్రీ వారాహి హోమం, విశేష అలంకరణ, మహామంగళహారతి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు, యువత, చిన్నారులు, కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు కొక్కొండ వేణుగోపాలాచార్యులు శ్రీ వారాహి దేవి మహిమను విశదీకరించారు. హిందూ సంప్రదాయంలో శ్రీ వారాహి దేవి అత్యంత శక్తివంతమైన దేవతల్లో ఒకరని, ఆమె సప్తమాతృకలలో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉన్నారని తెలిపారు. శ్రీ మహావిష్ణువు వరాహ అవతారం నుంచి ఉద్భవించిన దివ్యశక్తిగా వారాహి అమ్మవారిని భావిస్తారని, ఆమెకు వరాహ ముఖం, స్త్రీరూప శరీరం ఉంటుందని వివరించారు. ఈ రూపం భక్తులలోని అజ్ఞానం, భయం, దుష్టశక్తులను తొలగించి ధర్మాన్ని స్థాపించే దైవశక్తికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అలాగే శ్రీచక్ర ఆరాధనలో శ్రీ వారాహి దేవికి అత్యంత విశిష్టమైన స్థానం ఉందని, శ్రీ లలిత త్రిపురసుందరి అమ్మవారి సేనాధిపతిగా కూడా ఆమెను ఆరాధిస్తారని చెప్పారు. శ్రీ వారాహి దేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే శత్రు నివారణ, ధైర్యం, ఆరోగ్యం, సంతానం, ఐశ్వర్యం, విజయాలు, కుటుంబ రక్షణ, ఆధ్యాత్మిక పురోగతి లభిస్తాయని వివరించారు. పురోహితులు నవరాత్రి తొమ్మిది రోజులలో అమ్మవారి తొమ్మిది విశిష్ట స్వరూపాల ప్రాధాన్యాన్ని కూడా వివరించారు. మొదటి రోజు శ్రీ ఆది వారాహి దేవి రూపంలో రక్షణ, ధైర్యాన్ని ప్రసాదించే అమ్మవారిని, రెండవ రోజు శ్రీ లఘు వారాహి దేవి రూపంలో శత్రు నివారణ, కార్యసిద్ధిని అనుగ్రహించే తల్లిని, మూడవ రోజు శ్రీ స్వప్న వారాహి దేవి రూపంలో స్వప్నాల ద్వారా మార్గదర్శనం చేసి ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించే దేవిని ఆరాధించినట్లు తెలిపారు. నాలుగవ రోజు శ్రీ ధూమ్ర వారాహి దేవి రూపంలో దుష్టశక్తులను సంహరించే ఆఘోర శక్తిని, ఐదవ రోజు శ్రీ అశ్వారూఢ వారాహి దేవి రూపంలో విజయం, నాయకత్వం, అధికారాన్ని ప్రసాదించే తల్లిని, ఆరవ రోజు శ్రీ పంచమి వారాహి దేవి రూపంలో శాంతి, సంతానం, ఆరోగ్యం, ఐశ్వర్యాలను అనుగ్రహించే కరుణామయిని పూజించినట్లు తెలిపారు .అలాగే ఏడవ రోజు శ్రీ బృహత్ వారాహి దేవి రూపంలో మహాశక్తిని, రాజ్యాధికారం, విజయాలను ప్రసాదించే అమ్మవారిని, ఎనిమిదవ రోజు శ్రీ ఉన్మత్త భైరవీ వారాహి దేవి రూపంలో దుష్టగ్రహాలు, శత్రువులు, అపశకునాల నివారణ చేసే మహాశక్తిని, తొమ్మిదవ రోజు శ్రీ మహా వారాహి దేవి రూపంలో సకల సంపూర్ణ స్వరూపిణిగా, ఐశ్వర్యం, విజయం, మోక్షాన్ని ప్రసాదించే అమ్మవారిని అత్యంత వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం సాయంత్రం మంచిర్యాల పట్టణంలోని ప్రధాన పురవీధుల గుండా శ్రీ వారాహి అమ్మవారి శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రలో వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, భజనలు, జైజైకారాల నడుమ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మార్గమధ్యంలో భక్తులు హారతులు ఇచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబాలకు సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం, రక్షణ కల్పించాలని, సకల కోరికలు నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలో తొలిసారిగా టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన శ్రీ వారాహి దేవి నవరాత్రి మహోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. సకల లోక కళ్యాణార్థం, భక్తుల కష్ట నివారణార్థం, సకల ఐశ్వర్య సిద్ధ్యర్థం నిర్వహించిన ఈ మహోత్సవాలను విజయవంతం చేసిన వాసుకి పరమేశ్వరి సేవా సంస్థ సభ్యులు, మంచిర్యాల పట్టణంలోని హిందూ ఉత్సవ కమిటీలు, దాతలు, సేవాదారులు, స్వచ్ఛంద కార్యకర్తలు, మహిళా భక్తులు మరియు భక్తులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాలు మంచిర్యాల పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పి, భక్తులలో విశేష భక్తి, విశ్వాసాన్ని పెంపొందించాయని నిర్వాహకులు వివరించారు

## ప్రతి నీటి చుక్కను కాపాడుదాం

**జలసిరి పోస్టర్ల ఆవిష్కరణ**



**జైపూర్, జూలై 24:ప్రజా జ్యోతి** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు అధికారులు పిలుపునిచ్చారు.శుక్రవారం జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ జలసిరి అవగాహన పోస్టర్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భవిష్యత్ తరాలకు జల వనరులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, ఊటకుంటలు ఏర్పాటు చేయడం, బోరుబావులకు రీఛార్జ్ వ్యవస్థలను కల్పించడం ద్వారా భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని వివరించారు. వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకుంటే బోరుబావులు, చేతిపంపుల్లో నీటి లభ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో ప్రధాన కూడళ్లు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జలసిరి వాల్ పోస్టర్లను ఏర్పాటు చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో బాలయ్య, గ్రామ సర్పంచ్ కూన భాస్కర్,పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్,మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది ఇంద్రావతి, తిరుపతి, మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

# జీరో పెండెన్సీ లక్ష్యంతో పనిచేయాలి

### ఉద్యోగుల సమస్యలు, క్లెయిమ్‌ల పరిష్కారంలో శ్రీరాంపూర్ ఏరియా ప్రథమ స్థానంలో నిలవాలి

### శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్



**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల సమస్యలు, క్లెయిమ్‌ల పరిష్కారంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణిలోనే ప్రథమ స్థానంలో నిలవాలని ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ అన్నారు. జీరో పెండెన్సీ లక్ష్యంతో పర్సనల్ విభాగం అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జీఎం కార్యాలయంలో పర్సనల్ విభాగం సమీక్షా సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పర్సనల్ విభాగానికి చెందిన డీవై పీఎంలు, సీనియర్ పర్సనల్ అధికారులు, వివిధ గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెండింగ్ ఎంక్వైరీలు, కారుణ్య నియామకాల భర్తీ ప్రక్రియ, గ్రాట్యుటీ చెల్లింపులు, ఉద్యోగుల క్లెయిమ్‌లు, ఇతర టెర్మినల్ బెనిఫిట్స్ తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. అన్ని రకాల ఎంక్వైరీలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు డీజీఎం సూచించారు. కారుణ్య నియామకాల విషయంలో బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు లేదా వారికి వర్తించే ఇతర ప్రయోజనాలు వీలైనంత త్వరగా అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, ఇతర టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. ఉద్యోగులకు సంబంధించిన ప్రతి అంశంలో పారదర్శకత, వేగం, బాధ్యతతో పనిచేస్తూ శ్రీరాంపూర్ ఏరియాను సింగరేణిలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీవై పీఎంలు రాజేష్, క్రాంతి కుమార్, కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి మురళి, సంక్షేమ అధికారులు సంతన్, వెంకన్న, హరికృష్ణ, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి





: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలి

రామగుండం పోలీస్ కమిషనర్

**తాండూర్ జూలై 24 ప్రజాజ్యోతి** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఉన్న తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్,ఏసీపీ కిరణ్ కుమార్,సీఐ దేవయ్య పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని సూచించారు.కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తమ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శిస్తూ,వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సిబ్బంది విధి నిర్వహణను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.భూ వివాదాలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా, నిజాయితీతో విచారించి, చట్టబద్ధంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తులపై అనవసరంగా బలప్రయోగం చేయరాదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మేరకే చట్టబద్ధమైన బలాన్ని వినియోగించాలని సూచించారు.నేరాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో ప్రివెంటివ్ పెట్రోలింగ్, వాహనాల తనిఖీలు నిర్వహించాలని, సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు.ప్రతి సర్కిల్‌లో సమస్యలు తలెత్తకముందే వాటిని గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.నేరాల దర్యాప్తులో వస్తున్న తాజా పరిణామాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా ఎస్ఐ స్థాయి నుంచి పైస్థాయి అధికారులందరూ సీసీటీఎన్ఎస్, సమాచార సాంకేతికత (ఐటీ),ఆధునిక పోలీసింగ్‌లో వినియోగిస్తున్న సాంకేతిక వ్యవస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో సాంకేతికత వినియోగం మరింత పెరుగుతుందని, ప్రమోషన్లతో బాధ్యతలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి అధికారి తమ సాంకేతిక నైపుణ్యాలను (సాఫ్ట్ స్కిల్స్) అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ప్రతి పిటిషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారుల వివరాలను సమగ్రంగా ధృవీకరించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషనర్‌తో మర్యాదపూర్వకంగా, ఓర్పుతో వ్యవహరించి,చట్ట పరిధిలో సాధ్యమైనంత సహాయం అందించాలని సూచించారు.విధి నిర్వహణ లో ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పాక్షికంగా వ్యవహరించి, చట్టబద్ధంగా ప్రజలకు న్యాయం చేయడమే ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు

## లింబా (బి ) కోతుల్ గాం, కుంసర గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు నిధుల మంజూరు

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 24 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా కుంటాల మండలం లోని లింబా ( బి ) కోతుల్ గాం, కుంసర గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు కావడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు శుక్రవారం భైంసా లోని తన నివాసం లో అయన ఈ విషయాన్ని వెల్లడించారు. లింబా బి గ్రామం లో శివాలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు, భైంసా మండలం లోని కోతుల్ గ్రామం లో బీరప్ప ఆలయానికి 10 లక్షల రూపాయల నిధులు కుంసర గ్రామం లో హనుమాన్ ఆలయానికి 10 లక్షల రూపాయల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, ఇం చార్జి మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు చెప్పారు.

## కలెక్టర్ చౌరస్తా లో 'నో 'యూ టర్న్ బోర్డు

అతిక్రమించి వాహనదారులు మూల మలుపు తిరిగి వెళితే చాలన్ పడాల్సిందే







**అదిలాబాద్ టౌన్, జూలై 24 ( ప్రజా జ్యోతి )** అదిలాబాద్ పట్టణం కలెక్టర్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వెళ్లే మార్గం లో మండల పరిషత్ కార్యాలయపు నివాస గృహాలు ( ఎంపీపీ క్వార్టర్స్ ) వరకు బారి కేడ్ల తో పాటు పోలీసులు నోయూ టర్న్ బోర్డును అమర్చారు. వాహన దారులు అక్కడ ఎవరైనా మూల మలుపు దాటి వెళితే పోలీసులు చాలాన్లు విధిస్తున్నారు. రోజు నోయు టర్న్ వద్ద వందల చలన్లు పడుతున్నాయి. వాహన దారుల విన్నపం కోసం "ప్రజా జ్యోతి 'విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ను చౌరస్తా నుండి అబ్దుల్ కలాం రూట్ ఎలా వెళ్లాలి అని వివరణ అడగగా, ట్రాఫిక్ కానిస్టేబుల్ సమాధానం ఇస్తూ ఇక్కడ వాహనాలు మూల మలుపు తిరగడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అందుకే జరిమానా విడిస్తున్నా మని, వాహనదారులు ఇక్కడ యు టర్న్ చేయ వద్దని, కొద్దిపాటి దూరం వెళ్లి యుటర్న్ చేయాలనీ చెప్పారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించలని, అప్పుడే ప్రమాదలను నివరించా వచ్చునని అన్నారు.

దత్తు ( ప్రజా జ్యోతి ) ఆదిలాబాద్, టౌన్

## బాసర వ్యాస పూర్ణిమ ఉత్సవాలకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలను ఆహ్వానించిన బాసర ఆలయ అధికారులు



**బాసర జూలై 24 (ప్రజా జ్యోతి)**బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారి ఆలయంలో ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించనున్న వ్యాస పూర్ణిమ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ బాసర ఆలయ ఈఓ అంజనీ దేవి, స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, ఉప ప్రధానాచార్యులు శ్రీపాద్ దీక్షితులు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వ కంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు జిల్లా ఎస్పీకి వ్యాస పూర్ణిమ ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంత రం వేద పండితులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించి, వ్యాస పూర్ణిమ ఉత్సవాల ఆధ్యాత్మిక, వైదిక విశిష్టతను వివరించారు. ఉత్సవాలకు విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ వారి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, ఆలయ అధికారులు, వేద పండితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధి దారులకు కేటాయింపు రశీ దులు

**మున్సిపల్ చైర్‌పర్సన్‌తో కలిసి రశీదులు అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఇళ్లను అద్దెకు ఇచ్చినా, వి క్రయించినా కేటాయింపులు రద్దు చేస్తాం జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం పేదల శాశ్వత గృ హావసరాన్ని తీర్చే లక్ష్యంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించినల బ్ధిదారులే నివాసంగా వినియోగించు కోవాలని, వాటిని ఇతరులకు అద్దెకు ఇవ్వడం లేదా విక్రయించ డం వంటి నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు పాల్పడితే విచారణ జరిపి సంబంధిత కేటాయింపులను వెంటనే రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా హెచ్చరించారు. శుక్ర వారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 6 నుంచి 16 వార్డులకు చెందిన అర్హు లైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు రశీదులను మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషతో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదకు టుంబాలకు సురక్షితమైన, శాశ్వత నివాస వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్య మని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను వార్డుల వారీగా పూర్తి పారదర్శకతతో లక్కీడ్రా విధానంలో ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కేఆర్‌కే కాలనీ, మావల ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయిస్తు న్నామని చెప్పారు. కేటాయించిన ఇళ్లను పరిశుభ్రంగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని లబ్ధి దారులకు సూచించిన కలె క్టర్, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. త్వరలో జిల్లా ఇ న్‌చార్జి మంత్రి జూపల్లి కృ ష్ణారావు చేతుల మీదుగాల బ్ధిదారులకు అధికారిక ప్రొసీడింగ్స్ కాపీలను అందజేయ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వ ర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్, హౌసింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే తొలి ఏకాదశి పర్వదినం

**హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి పండుగ ఈ ఏకాదశి**

**దీనినే దేవ శయన ఏకాదశి , ప్రథమ ఏకాదశి, హరివాసరం అని కూడా అంటారు**

**ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుండి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు**

**శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు శ్రీ వైష్ణవ సేవా సంఘ సభ్యులు శ్రీ మాన్ సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 24 ,( ప్రజాజ్యోతి ).** తొలి ఏకాదశి లేదా శయన ఏకాదశి. తొలి ఏకాదశి అంటే ఏమిటి ఎందుకు చేసుకుంటారు దీని విశిష్టత ఏంటి. అనే విషయాలను గురించి మనకు శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు శ్రీ వైష్ణవ సేవా సంఘ సభ్యులు శ్రీ మాన్ సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు ప్రజాజ్యోతితో మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి ఏకాదశి పండుగలకు ఆది. తెలుగు సంవత్సరంలో అన్ని పండగల ను వెంటపెట్టుకోచ్చే తొలి ఏకాదశి విశిష్టత ఏంటో ఆచార్యులు తెలియచేశారు.




**తొలి ఏకాదశి -- విశిష్టత**

ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా (ఆషాఢ శుద్ధ ఏకాదశిగా) జరుపుకుంటారు. దీనినే "శయన ఏకాదశి ప్రథమ ఏకాదశి", "హరివాసరం" అని కూడా అంటారు. ఈ రోజు నుంచీ శ్రీ మహావిష్ణువు క్షీరాబ్ధి యందు శేషపాన్పు పైన శయనిస్తాడు. కనుక దీన్ని "శయన ఏకాదశి" అంటారు. నిజానికి ఒకరకంగా పరిశీలిస్తే ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు (పంచ భూతాలు సూర్య చంద్రులు , గ్రహాలు పరస్పర సంబంధాన్నీ వాటి గమనాన్ని బట్టి) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుండి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు (సూర్యుడు దక్షణం వైపుకు మరలినట్లు ఈ రోజు నుంచి దక్షణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది). అంతేగాక చాతుర్మాస్య వ్రతం కూడా ప్రారంభమౌ తుంది. ఇదే రోజున గోపద్మ వ్రతమును ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఈ రోజు మొదలుకొని కార్తీక మాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ధి ద్వాదశి వరకు ఆచరించవలెనని పురాణాలు చెబుతున్నాయి.

**తొలి ఏకాదశి జరుపుకొను విధానం నియమాలు.**

మహిమాన్వితమైన ఈ ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే సూర్యచంద్ర గ్రహణములలో భూమి దానాలిచ్చినంత అశ్వమేధ యాగం చేసినంత అరవై వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యం లభిస్తుందని ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి మన పురాణాలు చెబుతున్నాయి. మహాసాధ్వీ సతీ సక్కుభాయి ఈ వ్రతాన్నే ఆచరించి మోక్ష సిద్ధి పొందటం జరిగింది. వ్రతంలోని ప్రధాన నియమాలు.

**ఉపవాస ఫలితాలు.**

ఈ వ్రతాన్ని ఆచరించదలచినవారు దశమి నాడు రాత్రి నిహారులై ఉండి ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజించాలి. ఆ రోజు మొత్తం ఉపవాసం ఉండాలి. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. మర్నాడు అనగా ద్వాదశి నాడు ఉదయాన్నే కాలకృత్యాదుల అనంతరం శ్రీహరిని పూజించి నైవేద్య తాంబూలాలు సమర్పించి భోజనం చేయాలి.

**ఏకాదశి వ్రతమాచరించేవారు ఇవి తినరాదు.**

ఆషాఢమాస తొలి ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే లేచి శుచిగా స్నానమాచరించి , శ్రీహరి నిష్ఠ నియమాలతో పూజించాలి. పూజ గదిని శుభ్రం చేసుకుని విష్ణుమూర్తి ప్రతిమకు లేదా పటానికి పసుపు కుంకుమలు పెట్టి పుష్పాలతో అలంకరించుకోవాలి. ఏకాదశి వ్రతమాచరించే వారు కాల్చి వండినవి మాంసాహారం పుచ్చకాయ గుమ్మడి కాయ చింతపండు ఉసిరి ఉలవలు మినుములు తీసుకోకూడదు. అదేవిధంగా మంచంపై శయనించ డం చేయకూడదని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఏకాదశి విశిష్టతను గురించి పద్మ పురాణంలో వివరించారు. అష్టకష్టాలతో తల మునుకలౌతున్న మానవజాతిని ఉద్ధరించటానికి సాక్షాత్ శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేసాడనీ ఈ వ్రతాన్ని నియమనిష్టలతో ఆచరించిన వారు సమస్త వ్యధల నుంచీ విముక్తి పొందగలరనీ , మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందనీ పద్మ పురాణంలో పేర్కొన్నారని చెప్తుంటారు. ఈరోజు నుండి కార్తిక శు ద్ధ ఏకాదశి వరకు 'చాతుర్మాస్య వ్రతం' అవలంబిస్తారు. శాకాహారులై ఉపవాస వ్రతం ఆచరించాలన్నది ఈ చాతుర్మాస్య వ్రత నియమం. ఏకాదశినాడు ఉపవసించి , మర్నాడు పారణ చేసి ప్రసాదం తీసుకొని వ్రతం ముగిస్తారు. ఇది ముఖ్యంగా రైతుల పండుగ. ఏరువాక లాగే తొలి ఏకాదశిని వేడుక చేసుకుంటారు. అతివృష్టి అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని పైరుకు ఏ రకమైన తెగుళ్ళు సోకకూడదని ఇతరత్రా ఏ సమస్యలూ ఎదురవకూడదని దణ్ణం పెట్టుకుంటారు. తొలి ఏకాదశి పండుగ నాడు మొక్కజొన్న పేలాలను మెత్తటి పొడిగా దంచి , అందులో నూరిన బెల్లం కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పించి ప్రసాదంగా తీసుకుంటారు. తొలి ఏకాదశినాడు ఈ పేలపిండిని తప్పకుండా తినాలని విశ్వసిస్తారు.

**ప్రాశస్త్యం**

ముఖ్యంగా ఆషాఢమాసం వచ్చే తొలి ఏకాదశి రోజున ఒంటి పూట భోంచేసి శేషశాయి అయిన లక్ష్మీనారాయణ మూర్తిని స్తుతిస్తే కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని విశ్వాసం. ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి , రాత్రికి జాగారం చేసి మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఆ రోజు యోగనిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడంటారు. దానిని ఉత్థాన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి అంటా రు. ఈ నాలుగు నెలల కాలాన్నీ పవిత్రంగా పరిగణించి అందరూ చాతుర్మాస్యదీక్ష చేస్తారని ప్రవీణ్ కుమార్ ఆచార్యులు తెలిపారు.

## పిల్లల పోషణలో సరికొత్త విప్లవం అమ్మ చేతి తొలిముద్ద



**సోనాల, జులై 24 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రం -2 లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మచేతి తొలి ముద్ద కార్యక్రమాన్ని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్ ప్రారంభించారు. చిన్నారుల కు పౌష్టిక ఆహారాన్ని అందించి అనంతరం తల్లిదండ్రులకు చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన చిన్నారులే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని ,పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం వలన దృఢంగా ఆరోగ్యంగా ఉంటారని కావున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిల్లలను ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లితండ్రులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అశ్విని,మార్కెట్ డైరెక్టర్ సోమన్న,నాయకులు సుదర్శన్,మహేష్ పాల్గొన్నారు.

## కుమారి గ్రామపంచాయతీలో ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన



**నేరడిగొండ, జులై 24 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత వర్షాకాలంలో పడే ప్రతి వర్షపు బొట్టును ఒడిసిపట్టుకోవాలని ఎంపీడీవో జీవన్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కుమారి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, ఏపీవో వసంతరావుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వలన ఎదురవుతున్న పరిస్థితులను అధిగమించి, పంటలను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 'జలసిరి' పథకం కింద పొలాల్లో నీటి కుంటల (ఫార్మ్ పాండ్స్) నిర్మాణం, బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల ప్రాముఖ్యతను వివరించారు. భూగర్భ జలమట్టాన్ని పెంచుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ నిర్మాణాలను చేపట్టి నీటిని సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దత్త హరి, వీజీఎస్ రాజేశ్వర్, కారోబార్ రాజుతో పాటు రైతులు ఎస్. లక్ష్మారెడ్డి, నడిపెన్న, భోజన్న మరియు గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## గురుపూర్ణిమ ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ అధికారులు



**బాసర జూలై 24 (ప్రజా జ్యోతి)** ఈ నెల 29 న వ్యాస పూర్ణిమ సందర్భంగా బాసర అమ్మ వారి క్షేత్రం లో మూడు రోజుల పాటు గురుపౌర్ణమి ఉత్సవాలు నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం భైంసా లో ఎమ్మెల్యే రామరావ్ పటేల్ ను ఆలయ అధికారులు ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్ల పై ఆలయ ఇ. వో. అంజలీ దేవి తో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, వేద పండితులకు సన్మాన కార్యక్రమం తదితర అంశాల పై చర్చ జరిగింది.. ఆలయ పునరనిర్మాణం ప్రారంభం అయినా తరుణం లో నిర్మాణ పనుల విషయమై ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పలు సూచనలు ఇచ్చారు. ఆహ్వానం సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనాలు అందజేసి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను ఇచ్చారు.

## పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చిన సోన్ కాంగ్రెస్ నాయకులు



**సోన్,జూలై 24(ప్రజా జ్యోతి ):**సోన్ మండలంలోని మాధపూర్ పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చిన కాంగ్రెస్ నాయకులు, నిట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన సంఘటనలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై జరిగిన దాడికి నిరసనగా సోన్ మండలంలో వివిధ పాఠశాలలకు బంద్ కు పిలుపునీచ్చిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మైనోద్దీన్ ,రాజేశ్వర్ ఆనంద్, లింగన్న, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా మాస్టర్ ఉప్పు రవీందర్ ను సన్మానించిన ఎమ్మెల్యే



**బాసర జూలై 24 (ప్రజా జ్యోతి)**భైంసా మండలం లోని ఇలేగామ్ గ్రామానికి చెందిన యోగా మాస్టర్ ఉప్పు రవీందర్ ఇటీవల నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు అందుకోవడం తో లిఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లిశుక్రవారం భైంసా లో శాలువ తో సన్మానించి అభినందించారు. యోగాలో మంచి ప్రావీణ్యం పొందడం శుభపరిణామం అన్నారు.. ఆరోగ్య వంతంగా ఉండటానికి ప్రజలకు యోగా అవశ్యకతను వివరించాల్సిందిగా సూచించారు. కార్యక్రమం లో కౌన్సిలర్ అమోల్, నాయకులు చింతపండు మహేష్, శివాజీ పటేల్, పలువురు సర్పంచ్ లు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల విద్యార్థుల యూనిఫామ్ తయారీ వెంటనే పూర్తి చేయాలి

### భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 24 ,( ప్రజాజ్యోతి ).**ప్రభుత్వ బడుల విద్యార్థులకు అందించే యూనిఫామ్ ల తయారీ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సిఎస్ సంజయ్ జాజు శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో యూనిఫామ్ ల తయారీ, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా స్కూల్ యూనిఫామ్ తయారీ వివరాలను సమీక్షించారు. తయారీ పూర్తయిన వెంటనే దుస్తులను పిల్లలకు అందించాలన్నారు. ఇటీవలి కురిసిన వర్షాలు, వాతావరణ పరిస్థితులపై సమీక్షించారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి జలసిరి కార్యక్రమంలో పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను తెలుసుకున్నారు. రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో విత్తన మేళాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి ప్రజల్లో మరింత విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. పెద్ద ఎత్తున ఫామ్ పాండ్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూనిఫామ్ ల తయారీ వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీసీలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, సిపివో గంగారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల ఈఈలు సందీప్, అనిల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓపిఎస్ పునరుద్ధరణే ధ్యేయం

### ఆదిలాబాద్ ను చేరిన తెలంగాణ టిఎస్ సిపిఎస్ సి ఈ యు 'జన జాగరణ యాత్ర'

### ఎమ్మెల్యే పాయల్ శంకర్ కి వినతిపత్రం సమర్పించిన సీ పీఎస్ సంఘాల నాయకులు

### ఆగస్టు 23 'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూ టరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లా యీస్ యూనియన్ (టి ఎస్ సిపిఎస్ ఈ యు) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాలు 119 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో "సీపీఎస్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ" లక్ష్యంగా చేపట్టిన 'జన జాగరణ యాత్ర' శుక్రవారం (నేడు) ఉదయం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా యాత్రకు నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్ లతో పాటు రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్, మున్నూరు అంజన్న, చంద్ర కాంత్ లను ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడుకాంబ్లే విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సిర్పూర్ సత్య నారాయణ, రాందాస్, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు ఘన స్వాగతం పలికాయి. అనంతరం మావల తోరణం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ సాధించుకో వాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు నినాదాలు చేశారు. బైక్ ర్యాలీ అనంతరం స్థానిక శాసనసభ్యులు పాయల్ శంకర్ని వారి క్యాంప్ కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. గత 20 సంవత్సరాలుగా సీపీ ఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉ పాధ్యాయులు ఎదుర్కొంటున్న సామాజిక అభద్రతను, పెరుగుతున్న రిటైర్మెంట్లస మస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ, "సీపీఎస్ విధానం వల్ల ప్రతి నెలా దాదాపు 200 కోట్ల రూపాయల ప్రజల, ప్రభుత్వ, ఉద్యోగుల కష్టార్జితం (10% వాటా) షేర్ మార్కెట్ కు మళ్లుతోందని, ఉద్యోగుల రిటైర్మెంట్ భవిష్యత్తు పూర్తిగా మార్కెట్ దయపై ఆధారపడటం దారుణమన్నారు. రాష్ట్రం లో ప్రస్తుతం సీపీఎస్ కింద రిటైర్ అయిన వారికి క నీసం 5,000 పెన్షన్ కూడా రావడంలేదని, కనీస పెన్షన్ హామీ లేక ఉద్యోగుల కు టుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే సీ పీఎస్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, తన



మేనిఫెస్టో ప్రకారం వెంటనే పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆగస్టు 23న నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్' పోస్టర్ను నేతలు ఆవిష్కరించారు. ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి సీపీ ఎస్ ఉద్యోగి, ఉపాధ్యాయుడు తమ కుటుంబ సమేతంగా ఆగస్టు 23న హైదరాబాద్ తరలివచ్చి ఓపీఎస్ సాధన జయప్రదం చేయాలని స్థితప్రజ్ఞ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ బాధ్యు లు జ్యోష్ణ,టీ ఎస్ యూ టీ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకట్, పిఆర్ టీ యూ టీ ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము క్రిష్ణ కు మార్, ఎస్ టీ యూ టీ ఎస్ జిల్లా అధ్యక్షులు ముగా శ్రీని వాస్,టీ ఎస్ యూ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కిష్టన్న,టీ ఆర్ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలుక సతీష్, ప్రధాన కార్యదర్శి కూరడి,టీ పిఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులు నూర్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, టీ జి టీ టీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యద ర్శి చవాన్ నరేష్, టీ ఎస్ పి టీ ఏ ప్రధాన కార్యదర్శి కు మ్మరి సత్యనారాయణ, ఎం ఎస్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. ప్రేమ్ కుమార్, టీ ఎన్ ఏ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి రాపోలు శేఖర్, టీ ఎన్ ఓ ఏ బాధ్యులు ఎన్. రవి,టీ యూ టీ ఎఫ్ సభ్యులు వై. రవీందర్ రెడ్డి, పి. అషవీథ్ రెడ్డి,. హెచ్. నితిన్ కుమార్,రాథోడ్ జగదీష్,ఎస్. నరసయ్య,సి. హెచ్. జగదీశ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చోడ మండలంలో సర్ ప్రక్రియను పరిశీలించిన మాజీ ఎంపీ సోయం బాపూరావు

### రూ 55 లక్షల నిధులతో నిర్మించనున్న

### సిసి రోడ్డు పనులకు భూమి పూజ

**ఇచ్చోడ, జూలై 24, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని గేర్జమ్,ముక్రా (కే), ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయితీల్లో సర్ ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయితీల్లో ఇప్పటి వరకు సర్లో నమోదైన ఓటరు వివరాలను తెలుసుకున్నారు. కొన్ని గ్రామ పంచాయితీల్లో 100 శాతం నమోదు కాగా అక్కడి బీ ఎల్ వో, బీ ఎల్ ఏ లను శాలువాతో సన్మానించారు. గ్రామాల్లో పర్యటించి ఇప్పటి వరకు సాగిన సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 90 శాతం పూర్తి అయ్యిందని ఇంకో రెండు రోజుల్లో బి ఎల్ ఎలు కష్టపడి 100 శాతం పూర్తి చెయ్యాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా మైనారిటీ క్రిస్టియన్ అలాగే కాంగ్రెస్ పార్టీ కి అనుకూల మైన ఓట్లను టార్గెట్ చేసి తొలగించే ప్రయత్నం చేస్తుం దని, బి ఎల్ ఎలతో పాటు అన్ని గ్రామాల పార్టీ శ్రేణులు కార్యకర్తలు సైనికుల్లా పని చేసి సర్ లో ఓటర్లను చేర్చా లని కోరారు. 100 శాతంపూ ర్తి చేసిన బిఎల్ ఎలకు తమ తరపున కృతజ్ఞతగా ఎంతో కొంత సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆదివాసీ పల్లెల్లో సర్ ప్రక్రియ పూర్తిగా అయ్యిందని,



మండల కేంద్రాల్లో జనరల్ పంచాయితీల్లో కొంత మిగిలి ఉందని రాబోయే రెండు రోజుల్లో ఆయా గ్రామ పంచాయితీ ల్లో 100 శాతం పూర్తి చేసి ఇంచార్జ్ మినిస్టర్కు వివరాలు పంపించడం జరుగుతుందన్నారు. 100 శాతం పూర్తి అయిన గ్రామా ల్లో పని చేసిన బి ఆర్ ఓ, బి ఆర్ ఎ స్థానిక పంచాయితీ సెక్రెటరీలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిసి రో డ్డు కు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. వీరి వెంట బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, మార్కెట్ కమి టీ చేర్మెన్ సత్యవతి కోటేశ్వర్, మండల అధ్యక్షులు నా రాయణ్ రెడ్డి, ఇచ్చోడ సర్పంచ్ జలై జాకు, ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, మా దాపూర్ సర్పంచ్ ఇమ్రాన్ షాదుల్ల, గేర్జామ్ సర్పంచ్ ప్రకాష్, కేశవ్ పట్నం మాజీ సర్పంచ్ షబ్బీర్,సద్దాం, కొత్తూరి లక్ష్మణ్, మహేబూబ్ అలీ, రహీమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లేట్లు ముద్దు.. పేపర్ ప్లేట్లు వద్దు



**బోథ్, జూలై 24 (ప్రజా జ్యోతి)** మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో స్టీల్ బ్యాంక్ ను జిల్లా పంచాయతీ అధికారి గుడిపల్లి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లేట్లు వాడడం మూలంగా అనారోగ్యానికి దూరంగా ఉండడమే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు గా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడడం వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ పంచాయతీ అధికారి ఫణిందర్రావు ఎంపీడీవో రమేష్ మండల పంచాయతీ అధికారి రాజ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ శిరీష,సర్పంచ్ రోహిణి వినయ్ రెడ్డి ఉప సర్పంచ్ కారం సుజాత,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,



**నేరేడిగొండ జూలై 24 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం నేరేడిగొండ మండల కేంద్రంలోని నాలుగు పోలింగ్ బూత్లలో శరవేగంగా సాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను వారు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి విధుల్లో ఉన్న బూత్ స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ ), సూపర్వైజర్లు, పార్టీ బి ఎల్ ఏ -2 లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియల పురోగతిపై ఆరా తీశారు. దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిష్కార తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులందరూ ఓటరుగా నమోదయ్యేలా బిఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా జాబితాను పారదర్శకంగా రూపొందించాలని కోరారు. మండల నాయకులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల సవరణ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. బిఎల్ఓలు స్థానికంగా అందుబాటులో ఉంటూ ఓటర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నిర్ణీత గడువులోగా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రమేష్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి, బి ఎల్ ఏ -2 మనోజ్, పార్టీ నాయకులు నరేష్ రెడ్డి, రామ్ లక్ష్మణ్ గౌడ్, కపిల్, ఉషన్నా, చంద్రశేఖర్, వసంత్ రావు, నడిపి రెడ్డి మరియు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**నేరడిగొండ, జులై 24 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు నెరడిగొండ మండలంలోని కుంటాల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వంశీ (సర్పంచ్), శ్రీనివాస్ (ఉప సర్పంచ్), సురేందర్, రాయలు (సర్పంచ్), రాము, నరేందర్, మార్కొండి, అర్జున్, దినేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో బీఎన్ఆర్‌కేఎస్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మంచిర్యాల, 24, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సుతారి సంఘం కార్యాలయంలో బీఎన్ఆర్‌కేఎస్ (భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం) పట్టణ నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో పట్టణ అధ్యక్షుడిగా చిందం శంకర్, ఉపాధ్యక్షులుగా పోలంపల్లి రాజ్ కుమార్, మదగని రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి జ్ఞానయ్య, ముఖ్య సలహాదారుగా రేవుల శివ, గౌరవ అధ్యక్షుడిగా సిరిపురం మల్లేష్, ప్రచార కార్యదర్శులుగా ఇప్ప సురేష్, కొండు రాజు, సహాయ కార్యదర్శులుగా ముంజాంపల్లి సది,టి. వెంకటేష్, కోశాధికారిగా మామిళ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా పడాల శంకర్, సంబోదు మల్లేష్, జంబోజు శ్రీనివాస్, అఖిల్ పాషా, గోవిందుల రాజు, వరద రాజు, కుమార్, రామకృష్ణ, లక్కం రాజు, ఎం.డి. రఫీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకుల కు బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దపల్లి సూరన్న, జిల్లా అధ్యక్షుడు చింతల మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల సదానందం, బీఎన్ఎస్ అధ్యక్షుడు పడాల రామన్న, ప్రధాన కార్యదర్శి మక్కా మురళి, టౌన్--2 అధ్యక్షుడు ఎదునూరి రమేష్, మోరం ప్రభాకర్, రాజేష్ తదితర కార్మిక నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ నూతన కమిటీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.

# ఆర్‌కే న్యూ టెక్ మైన్‌లో టీబీజీకేఎస్‌లో భారీ చేరికలు

### 50 మంది యువ కార్మికులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చేరిక



50 మంది కార్మికులకు నాయకులు టీబీజీకేఎస్ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. సంఘంలో చేరిన వారిలో తోట తిరుపతి, వి. కుమార్, రాకేష్, శ్రీకాంత్, సురేష్, సత్యనారాయణ, మల్లయ్య, శ్రీనివాస్, సురేందర్, శ్రీకాంత్, బి. రవి, రాజ్ కుమార్, స్వామి, డి. నరేందర్, ఆర్. రాజు, బి. రాంజీ, శ్రీమాన్, అజయ్, రాజేష్, రాజేష్ గౌడ్, కిరణ్, ఆత్రేయ, రాజేంద్ర ప్రసాద్, యాసిన్, తిరుపతి, మధు, పి. నర్సయ్య, ఆర్. రవీందర్, జె. తిరుపతి, బి. రాజయ్య, నవీన్, ప్రవీణ్, సాది, రాజాబాబు, శ్రీకాంత్ (సపోర్ట్ మెన్), కుమారస్వామి, జై కృష్ణ, రాంబాబు, యు. రమేష్, బి. శ్రీధర్, ఎ. నరేష్, వేణు కుమార్, గోపాల్, ఎం. శ్రీనివాస్, ధర్మయ్య, అనిల్ రెడ్డి, సంతోష్, ఇస్మాయిల్, యాకుబ్, యాసిన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా చేరిన కార్మికులందరికీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కుటుంబం తరపున నాయకులు హృదయపూర్వక స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. సింగరేణి కార్మికుల విశ్వాసానికి, ఐక్యతకు ప్రతీకగా టీబీజీకేఎస్ మరింత బలోపేతం అవుతోందని, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంఘటిత శక్తిగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

**మంచిర్యాల, 24, జూలై (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే న్యూ టెక్ మైన్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) బలోపేతానికి మరో ముందడుగు పడింది. మైన్ పిట్ సెక్రటరీ టి. జైపాల్ రెడ్డి అధ్యక్షతన, తోట తిరుపతి, గండు రాజు, రాజు కుమార్, కుమారస్వామి, శ్రీకాంత్, కుమార్ ఆధ్వర్యంలో 50 మంది యువ కార్మికులు శుక్రవారం టీబీజీకేఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమానికి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, మాజీ ఏరియా ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, కేంద్ర కార్యదర్శి పానిగంటి సత్తన్న, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యులు ఎం.డి. లాలా, బ్రాంచ్ నాయకులు కుమారస్వామి, గొర్ల సంతోష్, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవేందర్, పిట్ సెక్రటరీ టి. జైపాల్ రెడ్డి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, ఏరియా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నవీన్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాజు, శ్రీకాంత్, అశోక్ యాదవ్, ఆర్‌కే న్యూ టెక్ షిఫ్ట్ సెక్రటరీ జి. రాజు, షిఫ్ట్ ఇన్‌చార్జిలు రాజ్ కుమార్, కుమారస్వామి, శంకర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల విశ్వాసానికి, ఐక్యతకు ప్రతీకగా టీబీజీకేఎస్ రోజురోజుకూ మరింత బలోపేతం అవుతోందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో టీబీజీకేఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, సంఘటిత శక్తితో కార్మికుల ప్రయోజనాల సాధనకు కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘంలో చేరిన

# సిరికొండ లో ఘనంగా కె టి ఆర్ జన్మదిన వేడుకలు



**సిరికొండ, జూలై 24, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రం లో శుక్రవారం బిఆర్ఎస్ పా ర్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మా జీమంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే, కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్)జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ ఆధ్వర్యంలో రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ అధిక స్థానాలు సాధించి బి ఆ ర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడు తుందని ధీమా వ్యక్తం చేశారు. యువకుల కోసం అనేక పోరాటాలు చేసి సాధించిన యువ నాయకుడు కేటీఆర్ అని అన్నారు. యువకుల కు దిశా నిర్దేశం చేస్తూ యు వకులకు యువ నాయకు డుగా ఎదుగుతున్న నాయ కుడు కల్వ కుంట్ల తారక రా మారావు అని అన్నారు. ఈ కార్యక్ర మంలో పోచ్చంపల్లి సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ సూర్యకాంత్, రోహిదాస్, మాజీ ఎంపీ టీసీ సూర్య కాంత్, రాంపూర్ ఉప సర్పంచ్ సునీల్, లచ్చింపూర్ ఉప సర్పంచ్ అర్జున్, బిఆర్ఎస్ పార్టీనాయ కులు ఎక్బాల్, రాంజాని, మహ్మమూద్, మల్లారెడ్డి, న ర్సింలు, కోసెరావు, మిలన్, రవిందర్, లస్మన్న, వేంకట్ రావు, వినాయక్, గంగాధర్, అక్బర్, అలీ, రాజు, సాయి ని స్వామి, సంతోష్, మసూద్, మిలాన్, పోశేట్టి, మహేం దర్, కృష్ణయ్య, మారుతి, రవి, లస్మన్న, బత్తుల రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**మంచిర్యాల, 24, జూలై (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో గుప్త నవరాత్రుల సందర్భంగా కొలువుదీరిన శ్రీ వారాహి అమ్మవారిని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గాదె సత్యం కూడా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని వారు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగుల సిబ్బంది వింత నిరసన

**మొక్కలు నాటుదాం సమస్యలు చాటుదాం**

**రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉప కార్యదర్శి కే శ్రీనివాసాచారి**



**ఖానాపూర్ జూలై 24 (ప్రజా జ్యోతి )** వైద్య విధాన పరిషత్తు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సిబ్బందికి గల సమస్యలు వివరించేందుకు మొక్కలు నాటుదాం సమస్యలు మనవి చేద్దాం" అంటు వింత కార్యక్రమం రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉప కార్యదర్శి కే శ్రీనివాస చారి ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటి నిరసన వ్యక్తం చేశారు వైద్య విధాన పరిషత్ కమిషనర్ పదవీ విరమణ చేసి రెండు నెలలు గడిచినా రెగ్యులర్ కమిషనర్‌ను నియమించకపోవడంతో ఉద్యోగుల వ్యక్తిగత, సర్వీస్ సంబంధిత సమస్యల పరిష్కారం నిలిచిపోయిందని వైద్యులు, ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వైద్య విధాన పరిషత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో "మొక్కలు నాటుదాం... మనవి చేద్దాం" అనే కార్యక్రమం సందర్భంగా గురువారం చేశామని శ్రీనివాస చారి అన్నారు పారామెడికల్, మినిస్టీరియల్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణతో పాటు తమ సమస్యల పరిష్కారం కోసం వెంటనే రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా సున్నితమైన నిరసన రూపంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, తమ విజ్ఞప్తిని ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకొని వెంటనే రెగ్యులర్ కమిషనర్ను నియమించి సమస్యలు తీర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ సంబంధించిన శ్రీమతి సంజిత నర్సింగ్ సూపర్డెంట్ గ్రేడ్ 2 సుజాత స్వరూప మమత హెడ్ నర్సులు పుష్ప శ్రీలత విజయ్ కుమార్ తిరుమల పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సానిటేషన్ వర్కర్ మీనాకు ఘన సన్మానం



**అదిలాబాద్ బ్యూరో, జూలై 24 (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌లో గత 20 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు మీనాను శుక్రవారం ఘనంగా సన్మానించారు. బ్లడ్ బ్యాంక్‌లో పరిశుభ్రతను పాటిస్తూ, తన విధుల్లో అత్యంత శ్రద్ధ చూపుతున్నందుకు గాను పలువురి నుంచి ఆమె ప్రశంసలు అందుకున్నారు. ఆమె పనితనాన్ని గుర్తించిన ఐటీడీఏ హెల్ప్ డెస్క్ లైజనింగ్ ఆఫీసర్ పవార్ రవీందర్ మరియు సిబ్బంది ఆమెను శాలువాతో సత్కరించి, రెండు చీరలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్, డిప్యూటీ సూపరింటెండెంట్ దీపక్ పుష్కర్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ సుధాకర్, ఐటీడీఏ హెల్ప్ డెస్క్ సిబ్బంది అనిల్, బలిరామ్, విజయ్, సంతోష్, నిరోజ్, స్టాఫ్ నర్సులు మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజవంతంగా నిర్వహించిన ఐటీడీఏ హెల్ప్ డెస్క్ లైజనింగ్ ఆఫీసర్ పవార్ రవీందర్‌ను, ఇతర సిబ్బందిని పలువురు అభినందించారు.

## ఫాం ఫాండ్ లతో భూగర్భ జలాలు భావి తరాలకు నీటి నిల్వలు

**అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**లక్ష్మణ చాంద, జూలై 24 (ప్రజా జ్యోతి)** రైతులు తమ పంట క్షేత్రాలలో ప్రతి వర్షపు నీరు చుక్కను భూమిలోకి పట్టేందుకుగాను ఫాం ఫాండ్ లను నిర్మించుకొని లబ్ది పొందాలని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని బీజేపీ నాయకుడు అడ్వాల రమేష్ వ్యవసాయ తోటలో ఫాం ఫాండ్ (నీటి కుంట) నిర్మాణాన్ని ప్రారంభించారు. అలాగే బోర్ రే చార్జర్ ఇంకుడు గుంత నిర్మాణాన్ని కూడా ప్రారంభించారు. ఎల్ నినో నేపథ్యంలో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున ప్రతి నీటి బొట్టు ను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వి బి జి రాంజి పథకం ద్వారా ఒక్కోనీటి కుంట నిర్మాణానికి 1లక్ష 35 వేల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుం దని అన్నారు. అలాగే బోర్ వెల్ రీఛార్జర్ కుంటకు 25వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, వి బి జి రాంజి ఏపీవో ప్రమీల, ఐకేపీ ఏపీఎం నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ ఓస కవిత రాజు, ఉప సర్పంచ్ లక్కల వర్ష రవి, బొజ్జ రవి,ఎంపీ ఓ నసీరుద్దీన్, నాయకులు అడ్వల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ స్వర్ణ రెడ్డి సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక కౌన్సిలర్లు



**ఖానాపూర్ జూలై 24 (ప్రజా జ్యోతి )**ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఇటీవల సూపర్డెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన స్వర్ణ రెడ్డి ని ఆసుపత్రిలో కలసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెలలో ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించినప్పుడు మరమ్మత్తులకు గురైన ఎక్రే స్కానింగ్ మిషను అధికారులు ఈరోజు మరమ్మత్తు లు చేయించి మళ్లీ ఎప్పటిలాగే ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ దవాఖానాలో ఎక్రే స్కానింగ్ మిషను ఏర్పాటు చేయించారని అలాగే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులతో దవాఖానకు వచ్చేపేషెంట్లకు తగిన వైద్యా సదుపాయాలను కల్పించాలని అన్నారు అస్పత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరి శుభ్రంగా ఉంచే విధంగా సానిటేషన్ సిబ్బందిని ఆదేశించాలని అలాగే పూర్తిస్థాయిలో ఇక్కడ పనిచేసే వైద్య సిబ్బంది సమయ ఒసారం పాటించి వ్యాధిగ్రస్తులకు సేవలందించా లని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ వంశీ మాధవ్ కౌన్సిలర్ గుమ్ముల ఆనంద్ కుమార్ నాయకులు అంకం మహేందర్ ప్రకాష్ గౌడ్, మనోజ్, ఉపేందర్, సురేష్, భుమన్న, తదితరులు పాల్గొన్నారు

## ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**-బోథ్ మండల ఏఐఎస్ఎఫ్**



**బోథ్, జూలై 24 (ప్రజా జ్యోతి)** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని బోథ్ ఏఐఎస్ఎఫ్ మండల శాఖ శుక్రవారం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఢిల్లీ జంతర్ మంతర్ లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ పేపర్ లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర మచ్చ వేసింది. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ బోథ్ మండల కమిటీ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం నేపథ్యంలో మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన అమానుష లాఠీచార్జీని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు. మున్సిఫ్ ప్రేమ్, ప్రశాంత్. విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని ఐటిడిఏ డిప్యూటీ డిఇఓ గోడం చందన్

## రాయిగూడ అశ్రమపాఠశాల తనిఖీ

**సిరికొండ, జూలై 24, (ప్రజా జ్యోతి)** పాఠశాలలో పరిశుభ్రత తప్పకుండా పాటించాలని ఐ టిడిఏ డిప్యూటీ డి ఈ ఓ గోడం చంద న్ అన్నారు.సిరికొండ మండలంలోని రాయిగూడ ఆశ్రమ పాఠశా లను శుక్రవారం ఐటిడిఏ డి ప్యూటీ డిఈఓ గోడం చంద న్ ఆకస్మిక తనిఖీ చేశారు. రాయి గూడ ప్రభుత్వ ఆశ్ర మ ఉన్నత పాఠశాలను అక స్మాత్తుగా సందర్శించి పరిసరాలు పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థుల, సిబ్బంది హాజరు శాతం పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు. పాఠశాల వాతావరణాన్ని




చూసి చాలా సంతో షంవ్యక్తం చేశా రు. వీరితో పాటు ప్రధానో పాధ్యాయులు విజయ ప్రకాష్, ఉపాధ్యాయులు రామ్ కుమార్, గజానంద్, పుండ లిక్ ఉన్నారు.

# మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ఫాగింగ్ స్ప్రే (దోమల పొగ విస్తరణ)

**ఖానాపూర్ జూలై 24 (ప్రజా జ్యోతి)** సీజనల్ వ్యాధులు సోకా కుండా రానున్న వర్షాలనుని దృష్టిలో ఉంచుకొని ఖానాపూర్ పట్ట ణంలో ప్రజలు అనారోగ్య సమస్యలు డెంగ్యూ మలేరియా టైఫా యిడ్ వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా ఫాగింగ్ స్ప్రే (దోమల పొగ ) స్ప్రే ను శుక్రవారం పిచికారి చేశారు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆదేశాలు ఇచ్చి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ అన్నారు సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వార్డులో దోమల నివారణ ఫాగింగ్ స్ప్రేను మున్సిపాలిటీ సిబ్బంది చేత పిచికారి ప్రారంభిం చామని ఒకటో వార్డులో ప్రారంభమైన పిచికారి పట్టణం లోని 12 వార్డులలో మున్సిపాలిటీ సిబ్బంది రోజువారీగా ప్రతి వార్డులో పిచికారి చేస్తారని తెలిపారు పిచికారి కార్యక్రమం మున్సి పల్



సిబ్బంది మానల శంకర్ పర్యవేక్షణలో పారిశుద్ధ సిబ్బందిచే చేస్తు న్నామని ఆయా వార్డులకు సంబంధించిన పాలకుల సద్వినియోగం చేసుకోవాలని చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్ అన్నారు

# ప్రభుత్వ బడుల విద్యార్థుల యూనిఫామ్ తయారీ వెంటనే పూర్తి చేయాలి

**భూగర్భ జలాల సంరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ బడుల విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల తయారీ వెంటనే పూర్తి చే యాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయం త్రం హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో యూనిఫామ్‌ల తయారీ, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు తదితర అంశాల పై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా స్కూల్ యూనిఫామ్ తయారీ వివరాలను సమీ క్షించారు. తయారీ పూర్త యిన వెంటనే దుస్తులను పిల్లలకు అందించాలన్నారు.



ఇటీవలి కురిసిన వర్షాలు, వాతావరణ పరిస్థితు లపై సమీక్షించారు. భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి జలసిరి కార్యక్రమంలో పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన పనుల వివ రాలను తెలుసుకున్నారు. రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో విత్తన మేళాలు నిర్వహించాలని అన్నా రు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులతో కలిసి హాజ రయ్యారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మా ట్లాడుతూ, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించి ప్రజల్లో మరింత విస్తృత అవ గాహన కల్పించాలని అన్నారు. పెద్ద ఎత్తున ఫామ్ పాండ్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూనిఫామ్‌ల తయారీ వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్డిఏ రవీందర్, పిడి మెప్మా రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 106 ఏళ్ల వయసులో కన్నుమూసిన రాజవ్వ



**కడెం, జులై 24(ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని చిన్న బెల్లాల్ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామా నికి చెందిన కందుల రాజవ్వ (106) వృద్ధాప్య కారణాలతో శు క్రవారం కన్నుమూశారు. శతాధిక వయస్సు దాటి 106 ఏళ్ల పాటు జీవించడం అరుదైన విషయమని గ్రామస్తులు పేర్కొన్నారు. నాలుగు తరాలను చూసిన రాజవ్వ తన సుదీర్ఘ జీవిత ప్రయాణంలో ఎన్నో మార్పులకు సాక్షిగా నిలిచారని తెలిపారు. ఆమె నిరాడంబర జీవనం, పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలను పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని గ్రామ పెద్దలు గుర్తు చేసుకున్నా రు.రాజవ్వ మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమెకు పలువురు సంతానం, మనవలు, మునిమనవలు ఉన్నారు. ఆమె మృతితో నర్సింగాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వెస్ట్ బెంగాల్ మైనింగ్ లో సిటు సంపాదించిన ఖానాపూర్ విద్యార్థి కావాలి విశ్వక్



**ఖానాపూర్ జూలై 24 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణా నికి చెందిన కావాలి విశ్వక్ బెంగాల్ రాష్ట్రం లోని ఖరక్ పూర్ లో గల మైనింగ్ కళాశాల లో ప్రతిభ కనబరిచి సిటు సంపాదించారు ఖానాపూర్ పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దంపతులు కావాలి లత సంతోష్ ల పుత్రుడు బెంగాల్ రాష్ట్రంలో విద్యాపరంగా మైనింగ్లో ప్రవేశం పొందడం పట్ల పలువురు ప్రశంసించారు

## ఖానాపూర్ పట్టణ నూతన స్వర్ణకారసంఘ

**అధ్యక్ష,కార్యదర్శులుగా,**

**భిక్కునూరిరవి తుమ్మనపల్లి లక్ష్మణ్ ల ఎన్నిక**



**ఖానాపూర్ జూలై 24 (ప్రజా జ్యోతి )** ఖానా పూర్ పట్టణ స్వర్ణకార సంఘం ఎన్నికలు శు క్రవారం రాష్ట్ర జిల్లా సంఘాల ఆధ్వర్యంలో జరిగాయి ఎన్నికల్లో అధ్యక్షులుగా బిక్కునూ రి రవి ప్రధాన కార్య దర్శిగా తుమ్మనపల్లి లక్ష్మణులు ఎన్నుకోబడ్డా రని తెలిపారు తదుపరి పూర్తి కార్యవర్గాన్ని త్వర లోనే ఎంపిక చేస్తామని అన్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యద ర్శులను పట్టణ స్వర్ణకార సంఘవాసులు సన్మానించి అభినందనలు తెలిపారు

## నూతన ఎస్సై ను సన్మానించిన నాయకులు



**లోకేశ్వరం, జులై 24:ప్రజా జ్యోతి** లోకేశ్వరం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ప్రదీప్ ను మన్మద్ గ్రామ సీనియర్ నాయకులు శంకర్ శంకర్ గౌడ్, బేడ బుడగ జంగం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్,బీజేపీ సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సై ప్రదీప్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా సేవలందించాలని కోరారు. ఎస్సై ప్రదీప్ మాట్లాడుతూ, ప్రజల సహకారంతో చట్ట పరిరక్షణ, శాంతి భద్రతల నిర్వహణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడా బుడగ జంగం మాజీ మండల అధ్యక్షులు టేకు శ్రీను, మిరియాల పండర్, సిరిగిరి జీవన, నారాయణ, టేకు గంగారాం, పలువురు పాల్గొని నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఘన్‌పూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**సోనాల, జులై 24 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల పరిధిలోని ఘన్‌పూర్ గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా ఎంపీడీఓ రత్నాకర్ రావు మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు దక్కాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. నిర్మాణం లో ఉన్న ఇండ్ల నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించి, లబ్ధిదారుల కు పలు సూచనలు చేశారు. ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా పక్కాగా, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధి త అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్ణీత కాల పరిమితిలోగా పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్ దారుణ కాండ: ధర్మసమాజ్ పార్టీ

**-డి ఎస్ పి మండల అధ్యక్షులు కొండమడుగు గణేష్ మహరాజ్**



**సోనాల జులై 24 ప్రజా జ్యోతి** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారత రాజ్యాంగబద్ధంగా శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న సిజెపి విద్యార్థులపై పోలీసులు విచక్షణ రహితంగా లాటిచార్జ్ చేయడాన్ని సోనాల మండలశీ ధర్మసమాజ్ పార్టీ ఖండిస్తున్నది ఆడపిల్లలని కూడా చూడకుండా కొట్టడం పార్లమెంటు సాక్షిగా విద్యార్థుల రక్తం చిందడం అత్యం త బాధాకరం విద్యావ్యవస్థ లోని లోపాలపై 21 రోజులుగా విద్యార్థులు శాంతియుతంగా పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వ మౌనం వహించడం సరి కాదని పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చెయ్యాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి పేపర్ లీకులు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి పేపర్ లీక్ నిరోధక చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా ప్రధానమంత్రి మోదీ హోం మంత్రి అమిత్ షా విద్యా ర్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## డిజిటలైజేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, జులై 24, (ప్రజా జ్యోతి)** ప్రజల కు ప్రభుత్వ సేవలు సజావు గా అందడంతో పాటు ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియ వేగవంతంగా పూర్తి కా వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు ఆదేశించారు. మంగళవారం పట్టణం మహాలోని రిక్షా కాలనీ, పోలీస్ కాలనీ, టేలర్ కాలనీ లలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో ఇంటింటి ఓటరు డిజిజలైజే షన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరు గుతూ ఓటర్ల వివరాల నమోదు, డిజిటలైజేషన్ ప్ర క్రియ జరు గుతున్న తీరును బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఎక్కడా ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా, అర్హులై న ప్రతి ఒక్కరి వివరాలను పక్కాగా డిజిటలైజ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. ఒక్కరికి ఒక్క ఓటు మా?త్రమే ఉండేలా, ఏ ఒక్క ఓటరు యొక్క ఓటు తప్పిపోకుండా క్షుణ్ణంగా పర్యవేక్షించాల న్నారు. ఈ పర్యటనలో భాగంగా పోలీస్ కాలనీలో స్థా నిక్య క ఆశా కార్యకర్త ద్వా రా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై కలెక్టర్ ప్ర త్యేకంగా ఆరా తీశారు. కాలనీలోని దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, క్రమం తప్పకుండా అందిస్తున్న నిత్యం వాడే మందుల పంపిణీ తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందాలని, అందుకు సంబంధించిన సమగ్ర వివరాల ను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీ లనలో ఆదిలాబాదు పట్టణ, మావల తహశీల్దార్లు శ్రీనివాస్, వేణు, సూపర్వై జర్లు అంకిత్ రెడ్డి, శ్రీధర్, బీఎల్వోలు విఠాబాయి, మీనాక్షి, కాలనీ ప్రజలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భుగర్భంలో నీటి శాతంపెంచడం కోసమే జలసిరి





**భోరజ్ మండలవ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అష్రఫ్ అహ్మద్**

**బోరజ్, జులై 24, (ప్రజా జ్యోతి)** వర్ష భావ కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం రాబోయే రోజుల్లో కరువు ఏర్పడ కుండా ముందు జాగ్రత్తగా ప్రస్తుతం వినియోగంలో ఉన్న నీటిని భూగర్భంలో ఇంకించి ఆ జలాన్ని అవసరమైనప్పుడు వాడు కోవడమే జల సిరి యొక్క ముఖ్య ఉద్దేశం మని మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అష్రఫ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం భోరజ్ మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జలసిరి పైన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వి బిరాంజీ పథకంలో రైతులు మహిళా సంఘాలు ఫాంఫండ్ ఇంకుడు గుంతలు తవ్వంచుకోవడానికి ముందుకు వస్తే ఉపాధి హా మీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించడానికి ముందుకు వస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ జ లసిరిలో భాగంగా ఇంకుడు గుంతలు లాంటి నిర్మాణం పథకాలను చేసుకోవడానికి ముందుకు రావాలని అన్నారు. లేనినోవా మూలంగాఈ ఏడాది అంతగా వర్షాలు పడకపోవడం వల్ల రైతులు ఆరుతడి పంటలు వేసుకో వాలని, పంటలకు వచ్చే తెగుళ్లపైన ముందు జాగ్రత్తగా ఎటువంటి మందులు వాడాలి వాటిపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో నర్సింగ్ రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో నూ తనంగా నిర్మిస్తున్న ఇందిర మ్మ గృహాలను గ్రామ సంఘాల భవనాలను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఎంపీ ఓ రమేష్ మాట్లాడుతూ గ్రామంలో మీ ప్రతి ఒక్క మహిళా సభ్యురాలు ప్రతి శు క్రవారం రోజు డ్రైడే గా పాటించాలని, వారానికి ఒకసారి నిలువ ఉన్న పాత నీటిని పారవేసి కొత్త నీటిని నింపుకోరాలని, గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులకు అవగాహన క ల్పించారు. నీటి నిల్వ వల్ల టైఫాయిడ్ మలేరియా రకర కాల వ్యాధులు వస్తాయని ముందు జాగ్రత్తగా గ్రామస్తు లు గ్రామాన్ని తమ ఇళ్లుని పరిశు భ్రంగా ఉంచుకొని త మ ఆరోగ్యాన్ని కాపాడు కో వాలని కోరారు. ఐకెపి ఎపి ఎం మాధవ్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలు ఫారం ఫండ్, ఇంకుడు గుంతలు తవ్వుకోవడానికి ముందుకు వస్తే ఉపాధి హామీ ద్వారా వారికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆరులైన ప్రతి ఒక్క మహిళ బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం సెంట్రింగ్ యూనిట్ ఇటుకలు తయారీ పెట్టుకొని ఉపాధి పొందాలని అన్నారు. మునగ చెట్లు ఒక ఎకరం పెట్టు కోవడానికి ఎవరైనా ముందుకు వస్తే ఉపాధి హామీ ద్వారా మూడేళ్ల వరకు వాటికి కావలసిన నిధులు కూడా సమకూరుస్తామని అన్నారు. బ్యాంకు నుంచి రు ణాలు తీసుకుంటున్న మహి ళలు తిరిగి రుణాలు సక్ర మంగా చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ శ్రీనివాస్ వెంకటమ్మ పం చాయితీ కార్యదర్శి సునీత, గ్రామ సంఘం అధ్యక్షురాలు పంచపుల రాజు మౌనిక మ హిళా సంఘ సభ్యులు, రై తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు





**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్ర వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైనార్టీల సంక్షేమం, వారి సమస్యలపై ఆ యన ప్రత్యేక సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ వర్గాల నాయకులు పలు సమస్య లను కలెక్టర్ దృష్టికి తీసు కె ళ్లారు. ఎన్టీఆర్ చౌక్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్, ఉర్దూ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, ఈద్గాతో పాటు ఖబరస్తా న్లకు కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని కోరారు. నేరడి గొండ, ఇచ్చోడ, బోథ్ ప్రాం తాల్లో ఉర్దూఘర్, షాదీఖా నాల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థుల సమస్యలను తెలుసుకు నేందుకు ప్రతి నెలా అధికారులు, ప్రజాప్రతినిధుల సందర్శనలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా పాల్గొన్న క్రిస్టియన్ మైనార్టీ నాయకులు, పాస్టర్లు మా ట్లాడుతూ పాస్టర్ల కోసం ప్ర త్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, గ్రేవ్ యార్డులకు కాంపౌండ్ వాల్స్‌తో పాటు తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖబరస్తా న్లు, గ్రేవ్‌యార్డులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణ ప నులను తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. స్థల భావం ఉన్న చోట కొత్తగా స్థలాలు కేటాయిస్తామని హా మీ ఇచ్చారు. జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే అంశా లను త్వరలోనే పూర్తి చేస్తా మని, నిధులు, విధానపర మైన నిర్ణయాలతో కూడిన అంశాలను ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, డిఆర్‌ఓ స్రవంతి, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి షేక్ కలీముల్లా, ఆర్డీఓ జగదీశ్వర్ రావ్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మైనార్టీ సంక్షేమ శాఖ సి బ్బంది, ఇతర నాయకులు, అధికారులు, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్, విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ బీఎస్పీ నిరసన

**కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి**

**వరంగల్ జోన్-2 ఇంచార్జి వరికిల్ల మల్లేష్**



**మంచిర్యాల, 24, జూలై (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మంచిర్యాల జిల్లా కమిటీ, అసెంబ్లీ కమిటీల ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ వరంగల్ జోన్-2 ఇంచార్జి వరికిల్ల మల్లేష్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలో అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్ష అయిన నీట్ నిర్వహణలో జరిగిన వైఫల్యం వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యా రని అన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు కష్టపడి చదివిన విద్యార్థుల ఆశలు ఒక్కసారిగా దెబ్బతిన్నాయని, పరీక్షల నిర్వహణపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతినడం ఆందోళనకరమన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తే వారితో చర్చించి సమస్యలు పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు అని, ఆహక్కును కాలరాయడం తగదన్నారు. ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసి దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌కు కారణ మైన అసలు సూత్రధారులను గుర్తించి కఠినంగా శిక్షించకపోతే భవిష్యత్తులో కూడా ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీఎస్పీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్ మాట్లాడుతూ, విద్య అనేది ధనిక--పేద అనే తేడా లేకుండా ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థ కావాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత, భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై చర్యలు తీసుకుని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ప్రభుత్వ విధానాలను బీఎస్పీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగు తుందని, విద్యార్థుల పక్షాన బీఎస్పీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా ఈసీ సభ్యుడు కుమ్మరి కృష్ణ చైతన్య, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గాజుల శంకర్, ఉపాధ్యక్షుడు ఎండీ. మాతిన్ ఖాన్, మందమర్రి మండల అధ్యక్షుడు ఎండీ. రహీం బాబా, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి గోమాస బ్రహ్మానందం, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు బండారి రాజ్‌కుమార్, నియోజకవర్గ ఇంచార్జి పెట్టం చంద్రశేఖర్, జిల్లా నాయకులు వేముల కిరణ్, జాగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అవగాహన సదస్సు





**బోథ్, జూలై 24 (ప్రజా జ్యోతి)** మండలంలోని కనుగుట్ట గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్యాంసుందర్ రెడ్డి శు క్రవారం గ్రామస్తులకు ఎల్ నినో పై అవగాహన సదస్సును నిర్వ హించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతు లందరూ ఎల్ నినో ప్రభావం కారణంగా దానికి అనుగుణం గా ప్రత్యా మ్నాయ పంటలను వేసుకోవాలని సూచించారు. అలాగే నీటిని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని, ఇంటింటికి ఇంకుడు గుంతలు, నీరును వృధా చేయకుండా దానిని జాగ్రత్తగా కాపాడుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల అనిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ "ఎచీవర్స్ డాక్యుమెంట్స్" పుస్తకావిష్కరణ



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24,( ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూపొం దించిన "తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్" సమాచార పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు ఆర్ఎస్ చిత్రు, రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, స్టడీ సర్కిల్ డైరె క్టర్ డాక్టర్ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్ ను అభినందించిన మాజీ మంత్రి

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 24, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతి నగర్‌కు చెందిన చిట్యాల వినోద్--వీణ దంపతుల కుమారుడు చిట్యాల అద్వైత్ ఆల్ ఇండియా నీట్ పరీక్షల్లో ప్రతిభ క నబర్చి మంచి ర్యాంకు సా ధించిన సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్నని వాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించి అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడు తూ, కష్టపడి చదివే విద్యార్థులకు విజయం తప్పకుండా లభిస్తుం దని అద్వైత్ మరోసారి నిరూపిం చాడన్నారు. నీట్ వంటి ప్రతిష్టా త్మక పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించడం గర్వ కారణమని, ఆదిలాబాద్ జిల్లాకు అద్వైత్ పేరు తీసుకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో వైద్య విద్యను పూర్తి చేసి స మాజానికి సేవ చేసే గొప్పవై ద్యుడిగా ఎదగాలని ఆకాం క్షించారు. అద్వైత్ తల్లి దం డ్రులు చిట్యాల వినోద్, వీ ణలను ప్రత్యేకంగా అభినందించిన జోగు రామన్న, పిల్లల విజయాల్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమశిక్షణ,మా ర్గదర్శకత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అద్వైత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభా కాంక్ష లు తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో ఇజ్జగిరి నారా యణ, కొండ గణేష్ తది తరులు ఉన్నారు.

# నస్పూర్‌లో ఐఎన్‌టీయూసీ ముఖ్య నాయకుల శిక్షణ శిబిరం







**కార్మిక హక్కుల పరిరక్షణకు నాయకులు చట్టాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి: డాక్టర్ బి. జనక్ ప్రసాద్**

**మంచిర్యాల, జులై 24 (ప్రజా జ్యోతి):** నస్పూర్ కాలనీ ప్రెస్ క్లబ్‌లో ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల శిక్షణ శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ నాయకులు కార్మికుల సమస్యలు, కార్మిక చట్టాలు, గని భద్రతా నిబంధనలపై పూర్తి అవగాహనతో పాటు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణే ఐఎన్‌టీయూసీ ప్రధాన లక్ష్యమని, ప్రతి నాయకుడు కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పారిశ్రామిక పరిస్థితులకు అనుగుణంగా కార్మిక చట్టాలు, సంక్షేమ పథకాలు, భద్రతా నిబంధనలపై నాయకులు అవగాహన పెంపొందించుకోవాలని, ఇటువంటి శిక్షణ శిబిరాలు నాయకత్వ నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమం, భద్రత, ఉద్యోగ భరోసా, న్యాయమైన వేతనాలు, సంక్షేమ సౌకర్యాల కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. శిబిరంలో పాల్గొన్న నాయకులు తమ తమ గనులు, విభాగాల్లో కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ సంస్థ అభివృద్ధి--కార్మిక సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ బొగ్గు రంగ పరిశ్రమల్లో పర్మినెంట్ కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం ఆందోళనకరమని, ప్రైవేటీకరణ విధానాలతో కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల అభివృద్ధికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేసిందని, 1973లో బొగ్గు గనుల జాతీయీకరణ దేశ పారిశ్రామికాభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచిందన్నారు. ఒకప్పుడు కోల్ ఇండియాలో ఎనిమిది లక్షలకుపైగా, సింగరేణిలో లక్ష మందికి పైగా శాశ్వత ఉద్యోగులు పనిచేసేవారని గుర్తు చేశారు. వేజ్ బోర్డులు, డీఏ సవరణలు, క్వార్టర్లీ బోనస్, దీపావళి పీఎల్ఆర్ బోనస్, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, ఉచిత విద్య, వైద్యం, క్వార్టర్ వసతి, పదవీ విరమణ అనంతర పెన్షన్, వారసత్వ ఉద్యోగాలు వంటి అనేక కార్మిక హక్కుల సాధనలో ఐఎన్‌టీయూసీ చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలు అమలవుతున్నాయని ఆరోపించారు. 2015లో ఎంఎండీఆర్ చట్ట సవరణలతో బొగ్గు బ్లాకులను వేలం ద్వారా ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ ప్రారంభించారని, దీనికి కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా మద్దతు ఇచ్చాయని విమర్శించారు. కోల్ ఇండియాలో కేంద్ర ప్రభుత్వ వాటాను దశలవారీగా తగ్గిస్తూ ప్రభుత్వ నియంత్రణను బలహీనపరుస్తున్నారని, ప్రభుత్వ రంగ గనుల్లో ఎండీవో విధానాన్ని ప్రవేశపెట్టి ప్రైవేటు సంస్థలకు ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించారని పేర్కొన్నారు. ఎంఎండీఆర్ చట్టం కింద ఇప్పటివరకు సుమారు 135 బొగ్గు బ్లాకులు ప్రైవేటు సంస్థలకు కేటాయించబడినట్లు తెలిపారు. దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను బలహీనపరిచారని, ట్రేడ్ యూనియన్లపై కూడా ఆంక్షలు విధించారని విమర్శించారు. ప్రైవేటు బొగ్గు సంస్థల్లో తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ బొగ్గు పరిశ్రమల పరిరక్షణ కోసం ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో దేశవ్యాప్తంగా కార్మికులను చైతన్యపరుస్తూ సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్నామని డాక్టర్ బి. జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్‌రావు, కలవేని శ్యామ్, గడిగస్వామి పి. తిరుపతి రాజు, జీవన్ జోయల్, ఏ. రవీందర్ రెడ్డి, పేరం రమేష్, ల్యాగల శ్రీనివాస్, చాట్ల అశోక్, పి. మల్లారెడ్డి, ఆర్. గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జీవన్ రావుతో పాటు వివిధ గనులు, విభాగాలకు చెందిన పిట్ సెక్రటరీలు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పుష్ప బ్రిడ్జిగా స్పెషల్ ఎట్రాక్షన్

**విశాఖపట్టణం :** సోషల్ మీడియా.. అదో నిరంతర ప్రవాహం. వింతల నుంచి విశేషాల వరకూ.. యుద్ధాల నుంచి సినిమాల వరకూ.. నిత్యం ఎన్నో పోస్టులు, వేలకొద్దీ వీడియోలు.. ఇక ఇందులో ప్రకృతి గురించి, ప్రకృతి అందాల గురించి ఎన్నో విశేషాలను షేర్ చేస్తుంటారు. అలా షేర్ చేసిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. చూడగానే వావ్ ఎక్కడిదీ స్పాట్ అని అనకుండా ఉండలేం.. దాని గురించి ఆరా తీసిన తర్వాత ఓసారైనా వెళ్లొద్దామని మనసు లాగడం ఖాయం. అలాంటిదే ఇప్పుడు చెప్పుకోబోయే బ్రిడ్జ్.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని మోతుగూడెంలో ఉంది ఈ వంతెన. మోతుగూడె ఫోర్‌బే డ్యామ్ బ్రిడ్జ్ అని పిలుస్తారు. లోయర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టులో భాగంగా మోతుగూడెం ఫోర్‌బే డ్యామ్ నిర్మించారు. చుట్టూ దట్టమైన అడవులు, కొండలు.. పచ్చదనం పరుచుకున్న వాతావరణం మధ్య ఉన్న ఈ డ్యామ్.. ప్రకృతి ప్రియులను, పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ ప్రకృతి అందాలను చూసి సినిమా డైరెక్టర్లు కూడా ఇక్కడ షూటింగ్‌లు జరుపుతుంటారు. ఇక పుష్ప సినిమా షూటింగ్ తర్వాత.. మోతుగూడెం ఫోర్ బే డ్యామ్ బ్రిడ్జ్ కాస్తా..పుష్ప బ్రిడ్జ్‌గా పేరు తెచ్చుకుంది. పుష్ప సినిమాలోని కొన్ని సీన్లను ఇక్కడ చిత్రీకరించడంతో.. సినిమాతో పాటుగా ఈ ప్రాంతం కూడా బాగా పాపులర్ అయ్యింది. అప్పటి నుంచి ఇక్కడికి వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగింది. చుట్టూ లక్కవరం అటవీ ప్రాంతం, పచ్చని కొండల మధ్య సాగే మార్గం.. ఇక్కడ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. ఇక కరెంట్ ఉత్పత్తి తర్వాత డొంకరాయి డ్యామ్ నుంచి పవర్ కెనాల్ ద్వారా నీరు ఈ డ్యామ్‌లోకి చేరుతుంది. ఆ సమయంలో ఈ డ్యామ్ మరింత అందాన్ని సంతరించుకుంటుంది. ఇక ఈ ఫోర్ బే డ్యామ్‌కు కొద్ది దూరంలో పొల్లూరు వాటర్ ఫాల్స్ ఉన్నాయి. దీంతో ఈ రెండింటినీ కలిపి చూసేందుకు ఎక్కువమంది పర్యాటకులు వస్తుంటారు.

# నీట్ పేపర్ లీకేజీ ఘటన పై జంతర్ మంతర్ వద్ద శాంతి యుత నిరసన తెలియపరుస్తున్న విద్యార్థులపై

**డిల్లీ పోలీసులు లాఠీ చార్జీ చేసి మహిళ విద్యార్థినులను అనుమానుషంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తూ బాధ్యులైన పోలీస్ అధికారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని**

**కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన న్యాయశాఖ పట్టభద్ర విద్యార్థి దుర్గం ప్రవీణ్:**

**సిర్పూర్(టి)లో శాంతి యుత నిరసన చేస్తున్న విద్యార్థులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకిల్:**

**మాజీ సర్పంచ్ సయ్యద్ ఖిజార్ హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు సమోసాలు అందజేత:**



**జూలై 24,సిర్పూర్(టి) నియోజకవర్గ కరెస్పాండెంట్ ప్రజాజ్యోతి:** ఢిల్లీలో జరిగిన లాఠీ చార్జి ఘటనపై కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మొట్టమొదటి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ 001, సిర్పూర్ (టి)లో న్యాయశాఖ విద్యార్థి దుర్గం ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నాగమ్మ చెరువు బుద్ధుని విగ్రహం వద్ద విద్యార్థులు భారీ సంఖ్యలో శాంతియుత నిరాసన చేపట్టారు. విద్యార్థుల శాంతియుత నిరసన కు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్, మద్దతు తెలిపారు. ఈ సందర్భం గా న్యాయశాఖ పట్టభద్ర విద్యార్థి దుర్గం ప్రవీణ్ మాట్లాడుతూ..నీట్ పేపర్ లీకేజీ ఘటన పై ఢిల్లీలోని జంతల మంతర్ వద్ద శాంతి యుత నిరసన  చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసి మహిళ విద్యార్థినుల పట్ల అనుమానుషంగా ప్రవర్తించి న పోలీస్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువ లను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించారు. ఎన్నేళ్ల పాలనలో ప్రధాని నరేంద్ర మోదీ ఒక్కసారి కూడా మీడియా సమావేశం నిర్వహించలేదని, విద్యార్థుల ఉద్యమానికి భయపడి సామాజిక మాధ్యమాల ద్వారా స్పందించడం ఉద్యమ విజయానికి నిదర్శన మని పేర్కొన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు అని,ప్రశ్నించే గొంతుల ను అణచివేసే ప్రయత్నా లను సహించబోమని హెచ్చరించారు. విద్యార్థులు, యువకులతో చెలగాటం ఆడొద్దు” అంటూ కేంద్ర ప్రభుత్వా నికి హెచ్చరించారు. లాఠీ చార్జి చేసిన పోలీసుల పై కేసులు పెట్టాలని, చనిపోయిన విద్యార్థుల కు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్. “విప్లవం వర్ధిల్లాలి.. జై భీమ్.. జై భారత్” ,మోదీ సర్కార్ చోర్ హై, ఇంకిలాబ్ జిందాబాద్, ధర్మేంద్ర ప్రధాన్ ఇస్తిపాదొ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాల్ తాడే యువత, మాజీ ఎంపిటిసి దుర్గం విక్రం, మాజీ సర్పంచ్ ఖిజార్ హుస్సేన్, వార్డు సభ్యుడు ఇఫ్ఫత్ హుస్సేన్,  సామాజిక వేత్తలు మండలంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.